జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 44 విశాఖపట్నం | శుక్రవారం 29 అక్టోబరు 2021 | 8 పేజీలు | వెల : 5.00



## గవర్నర్‌ను కలిసిన వైఎస్ జగన్ దంపతులు

అమరావతి,అక్టోబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దంపతులు గురువారం.. గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. నవంబర్ 1న జరిగే వైఎస్ఆర్ లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డుల ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిందిగా గవర్నర్‌ను సీఎం వైఎస్ జగన్ ఆహ్వానించారు. వివిధ రంగాలలో విశేష సేవలు చేసిన వారికి ఈ అవార్డును రాష్ట్ర ప్రభుత్వం ప్రదానం చేస్తుంది. ఈ కార్యక్రమం విజయవాడలో జరగనుంది. 50 మందికి పైగా ప్రముఖులకు వైఎస్ఆర్ లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డుల ప్రదానోత్సవం చేయనున్నారు.

## కీలక బిల్లులకు...
# ఆమోదం తెలిపిన కేబినెట్



అమరావతి,అక్టోబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో ఏర్పాటుచేసిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ భేటీలో పలు కీలక బిల్లులకు ఆమోదం తెలిపారు. సమావేశంలో అసెంబ్లీ సమావేశాలపై కూడా నిర్ణయం తీసుకున్నారు. నవంబర్ 17 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్నారు. కాగా, ఈ సాయంత్రం సీఎం వైఎస్ జగన్.. గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్‌తో సమావేశం కానున్నారు.

**కేబినెట్ భేటీలో ఆమోదం తెలిపిన పలు అంశాలు ఇవే..**
రైతులకు 9 గంటల పగటిపూట ఉచిత విద్యుత్ అందించేందుకు సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో ఒప్పందానికి కేబినెట్ ఆమోదం
యూనిట్‌కు (మిగతా 2లో..)



## కడప స్టీల్‌ప్లాంట్‌కు పర్యావరణ అనుమతులు

వైఎస్సార్ కడప,అక్టోబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: కడప స్టీల్‌ప్లాంట్ నిర్మాణానికి కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ అనుమతులను ఇచ్చింది. దీంతో 3,591 ఎకరాల్లో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుకు మార్గం సుగమం అయ్యింది. కడప స్టీల్ ప్లాంట్.. ఏడాదికి 3 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంది.

## అమ్మఒడి పథకానికి 75 శాతం హాజరు తప్పనిసరి: పేర్ని నాని

అమరావతి, అక్టోబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో గురువారం ఏర్పాటుచేసిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ భేటీలో పలు కీలక బిల్లులకు ఆమోదం తెలిపారు. సమావేశం అనంతరం మంత్రి పేర్ని నాని మీడియాతో మాట్లాడారు. అమ్మఒడి పథకానికి 75 శాతం హాజరు తప్పనిసరి



అన్నారు. దీనిపై విస్తృత ప్రచారం చేయాలని నిర్ణయించారు. అర్హత ఉన్నవారందరికీ సంక్షేమపథకాలు అందిస్తాం అని తెలిపారు. అంతేకాక బీసీ జనగణన చేసేలా అసెంబ్లీలో తీర్మానానికి కేబినెట్ ఆమోదం తెలిపామన్నారు. ఈ తీర్మానాన్ని కేంద్రానికి పంపాలని నిర్ణయించామన్నారు. 1947 తర్వాత కుల ప్రాతిపదికన జనగణన జరగలేదు అని మంత్రి పేర్ని నాని తెలిపారు.

## ఆగ్నేయాసియా దేశాల సమైక్యత భారత దేశానికి చాలా ముఖ్యం: మోదీ

న్యూఢిల్లీ,అక్టోబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: ఆగ్నేయాసియా దేశాల సమైక్యత భారత దేశానికి చాలా ముఖ్యమైనదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ఇండియా-ఆసియాన్ సదస్సులో గురువారం ఆయన మాట్లాడుతూ, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో పరస్పర సహకారానికి భారత్, ఆసియాన్ దృక్పథాలు నిబంధనావళిగా ఉపయోగపడతాయన్నారు. భారత్-ఆసియాన్ (ఆగ్నేయాసియా దేశాల సంఘం) సదస్సు వర్చువల్ విధానంలో జరిగింది. ఇండో-పసిఫిక్ రీజియన్‌లో భారత్, ఆసియాన్ ఆలోచనలు వాటి ఉ




మ్మడి దార్శనికత, పరస్పర సహకారాలకు నిబంధనావళిగా ఉపయోగపడతాయన్నారు. ఇండో-పసిఫిక్ మహాసముద్రాల విషయంలో భారత దేశ వైఖరి, ఆసియాన్ దేశాల దృక్పథం చాలా ముఖ్యమైనవని తెలిపారు. ఇండియా-ఆసియన్ భాగస్వామ్యానికి 2022తో 30 ఏళ్ళు పూర్తవుతుందని చెప్పారు. ఈ ముఖ్యమైన మైలురాయిని ఆసియాన్-భారత్ స్నేహ సంవత్సరంగా జరుపుకుందామని చెప్పారు. కోవిడ్ మహమ్మారి సమయంలో పరస్పర సహకారం భారత్-ఆసియాన్ సంబంధాలను భవిష్యత్తులో మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు.



## ఆర్యన్ ఖాన్‌కు బెయిలు

ముంబై, అక్టోబరు 28 ప్రజా పాలన ప్రతినిధి: షారుఖ్ ఖాన్ తనయుడు ఆర్యన్ ఖాన్ కు బెయిలు మంజూరు అయ్యింది.. డ్రగ్స్ కేసులో చిక్కుకున్న బాలీవుడ్ బాద్షా తనయుడు ఆర్యన్ ఖాన్ కు ఎట్టకేలకు బెయిల్ లభించింది. గతంలో రెండు సార్లు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేయగా కోర్టు దాన్ని తిరస్కరించింది.
(మిగతా 2లో..)

## అమిత్‌షాకు వైసీపీ, టీడీపీ ఎంపీల పోటా పోటీ ఫిర్యాదులు..

ఢిల్లీ, అక్టోబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: ఏపీలో రాజకీయ రణరంగం నేపథ్యంలో ఢిల్లీలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో పోటాపోటీగా మంతనాలు జరిపారు వైసీపీ, టీడీపీ ఎంపీలు. పార్లమెంటరీ స్థాయీ సంఘాల సమావేశం సందర్భంగా లాబీల్లో ఈ సీన్ కనిపించింది. ఒకవైపు టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్, మరోవైపు వైసీపీ ఎంపీ గోరంట్ల మాధవ్ అమిత్‌షాతో మాట్లాడేందుకు పోటీ పడ్డారు.గోరంట్ల మాధవ్ లేఖ ఇచ్చి మరీ చంద్రబాబు, టీడీపీ తీరుపై



అమిత్‌షాకు ఫిర్యాదు చేశారు. చంద్రబాబును ప్రజలు తిరస్కరించినప్పటికీ ఇంకా పాలించాలని ప్రయత్నిస్తున్నారు. ప్రజాస్వామ్యం గురించి బోధించే పాఠశాలను కేంద్ర హోంశాఖ నెలకొల్పి చంద్రబాబుకు ప్రజాస్వామ్యం నేర్పాలని అన్నారు. బూతులతో దూషిస్తూ ప్రజలను రెచ్చగొట్టేలా చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని అన్నారు. (మిగతా 2లో..)

# మరో కీలక నిర్ణయం దిశగా ఏపీ సర్కార్

అమరావతి అక్టోబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: ఏపీ సర్కార్ మరో కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో 2 వేల జనాభా దాటిన ప్రతి గ్రామానికి ఒక ట్రాక్టర్ ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. గ్రామాల్లో ఇళ్ల నుంచి సేకరించే చెత్తను తరలించడానికి, రోడ్ల పక్కన పెంచే మొక్కలకు ఆ ట్రాక్టర్ ద్వారానే నీటి తడులు అందించేందుకు ఈ ట్రాక్టర్లు వినియోగించేలా ఆలోచనలు చేస్తోంది. ఈ ట్రాక్టర్ల నిర్వహణకు అయ్యే వ్యయ భారం సదరు గ్రామ పంచాయతీలపై పడకుండా ప్రభుత్వం మార్గాలను విశ్లేషిస్తుంది. రాష్ట్రంలో 2 వేలకు పైబడి, 5 వేల లోపు జనాభా ఉండే గ్రామాలు 5 వేల పైచిలుకు ఉన్నాయి. వీటికి

### ప్రతి గ్రామానికి ఉచితంగా ట్రాక్టర్..!



సొంత ట్రాక్టర్లు అందుబాటులో లేవు. ఈ క్రమంలో 5 వేల లోపు జనాభా కలిగిన 5137 పంచాయతీలకు ట్రాక్టర్లు ఇవ్వాలని ప్రభుత్వం దాదాపు నిర్ణయం తీసుకుంది. ఇవికాక 5 వేలకు పైబడిన జనాభా కలిగి సొంత ట్రాక్టర్లు లేని పంచాయతీలు 91 ఉన్నాయి. ఆయా పంచాయతీలకు కూడా ట్రాక్టర్లు ఇవ్వాలని భావిస్తోంది. మొత్తం 5,228 గ్రామాలకు ఉచితంగా కొత్తగా ట్రాక్టర్లు అంజేయాలన్నది ప్రభుత్వ యోచన. గ్రామ పంచాయతీ ఇతర అవసరాలకు కూడా ఈ ట్రాక్టర్లను వినియోగించుకునేలా మార్గదర్శకాలు రూపొందిస్తున్నారు.

**పంచాయతీలపై ట్రాక్టర్ల భారం పడకుండా చర్యలు**
రోడ్ల పక్కన నాటే మొక్కలకు నీటి తడులు ఇవ్వడానికి గాను నాటిన ప్రతి మొక్కకు రెండేళ్లలో రూ.280 చొప్పున ప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తులకు చెల్లిస్తోంది. ఇలా 400 మొక్కలు ఒక యూనిట్‌గా చేసుకుని ప్రతి యూనిట్‌కు రూ.1.12 లక్షల చొప్పున ఇస్తోంది. ఇకపై మొక్కలకు నీటి తడులు ఇచ్చే బాధ్యత ప్రైవేట్ వ్యక్తులకు కాకుండా గ్రామ పంచాయతీలకే ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. తద్వారా ఆ డబ్బు పంచాయతీకి వస్తుంది. ఈ డబ్బుతో ట్రాక్టర్ డీజిల్, డ్రైవర్, మరమ్మతు ఖర్చులకు వినియోగించుకునే వీలుంటుందని అధికార వర్గాలు చెబుతున్నాయి.



## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తుగ్లక్ పరిపాలన

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నాగరాజు**

విస్సన్నపేట అక్టోబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: దేశవ్యాప్తంగా సిపిఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యావసర వస్తు ధరలు వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని కోరుతూ విస్సన్నపేట గాంధీబొమ్మ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టిన సిపిఎం మండల కమిటీ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ దేశంలో రోజురోజుకీ పెట్రోల్ డీజిల్ నిత్యవసర సరుకులు గ్యాస్ విద్యుత్ ఛార్జీలు పెరుగుతున్నాయని దీనిపై కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆయన మండిపడ్డారు ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల జ్ఞాన రత్నం రైతు సంఘం నాయకులు చింతా శ్రీనివాసరావు గద్దల రామకృష్ణ ఎస్ఎఫ్ఐ నాయకులు రవితేజ రిక్షా వర్కర్స్ యూనియన్ నాయకులు ఆటో వర్కర్స్ యూనియన్ నాగేశ్వరరావు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు రామకృష్ణ సిపిఎం సభ్యులు రైతులు కార్మికులు పాల్గొన్నారు.




## కొండ పర్వ లో సచివాలయం.స్కూళ్లను తనిఖీ చేసిన ఎంపీడీవో వెంకటరమణ



కొండపర్వఅక్టోబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: వినన్నపేట మండలం కొండ పర్వ గ్రామంలో గ్రామ సచివాలయం ను తనిఖీ చేసి వచ్చిన అర్జీలను పరిశీలించారు స్కూళ్లో మధ్యాహ్నం భోజనం. తనిఖీ చేసిన ఎంపీడీవో వెంకటరమణ విద్యార్దులను భోజనాలు లు స్కూల్ లో పలు సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు ఎంపీడీవో వెంకటరమణ అంతే కాకుండా విద్యార్థులకు భోజనం వడ్డించారు.

## ఎంపీ కేశినేని నానిని కలిసిన గిరిజన నేతలు

**ఏకలవ్య స్కూల్ ఏ.కొండూరు లో కొత్తగా ఏర్పాటు చేయుటకు కృషి చేయండిగిరిజన సంఘం నేతలు**



ఏ కొండూరు,అక్టోబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: కృష్ణాజిల్లాలో గిరిజనులు పశ్చిమ కృష్ణా లో 105 తండాలు, 85 ఎరుకల కాలనీలు, 35 యానాది కాలనీలు ఉన్నాయని వీరు ఇప్పటికి విద్యకి దూరంగా ఉన్నారని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయు ఏకలవ్య స్కూల్ ను ఏ.కొండూరు మండలంలో ఏర్పాటు చేస్తే చుట్టుపక్కల ఉన్న గిరిజన పిల్లలు చదువుకోడానికి మంచి అవకాశం ఉంటుందని కోరారు.ఈ మండలంలో స్కూలు ఏర్పాటు చేయుటకు ఎంపీ కేశినేని నాని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అధికారులతోనూ కేంద్ర మంత్రి తో మాట్లాడి ఏకలవ్య స్కూల్ మంజూరు కోసం కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి బి. గోపిరాజు, గొల్లమండల తండా సర్పంచ్ డి.రాముడు,బి భీమానాయక్ పాల్గొన్నారు.

### వైభవ జ్యువెలరీ మార్ట్ ను ప్రారంభించిన రాష్ట్ర

**ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు పెనుగొండ సుబ్బరాయుడు**



విస్సన్నపేట, అక్టోబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రంలో వైభవ్ జ్యులరీ మార్ట్ షో రూమ్ ను రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ గౌరవాధ్యక్షులు పెనుగొండ సుబ్బారాయుడు గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో వ్యాపార సంస్థలను తాను ప్రారంభించానని సొంత లాభం కొంత మానుకొని తమను నమ్మి వచ్చిన కొనుగోలుదారులకు ప్రతి 50000 కొనుగోలుపై వంద మిల్లీ గ్రాముల బంగారు కాయన్ , లక్ష రూపాయల కొనుగోలుపై 200 మిల్లీ గ్రాముల బంగారు కాయన్ అందించడమే కాక అదనంగా ఇరవై ఎనిమిది రోజుల వరకు కొనుగోలు చేసిన వారికి ప్రతి 50000 కొనుగోలుపై ఒక లక్కీ కూపన్ ఇవ్వటం విజేతకు తాను మెచ్చిన తనకు నచ్చిన 50 వేల రూపాయల విలువైన బంగారు ఆభరణాలను అందించటం ఒక శుభపరిణామం అన్నారు. వైభవ్ జ్యులరీ మార్ట్ 28 సంవత్సరాలు గా మన్నికైన మేలురకం కేడీయం బంగారాన్ని అందించటం విశేషంగా చెప్పుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో తిరువూరు ఏఎంసీ చైర్మన్ మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కే ప్రసాదరావు, ఆర్యవైశ్య మండల అధ్యక్షులు కే శ్రీనివాస్, ఆర్య వైశ్య ప్రముఖులు వి ప్రభాకర రావు, జి వి కోటేశ్వరరావు, ఎం పి పి పి ఎం వనజాక్షి , మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మట్టా వేణుగోపాలరావు, మాజీ వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు, వైసిపి పట్టణ అధ్యక్షులు ఎన్ వి కుటుంబరావు ఉప సర్పంచ్ మందపాటి సత్యనారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఆకుల రాధ, వైసిపి నాయకులు సాదు పాటి కోటేశ్వరరావు, తిరువూరు ఏఎం సి డైరెక్టర్ రెడ్డి శేషగిరి, ఎంపీటీసీ విసన్నపేట 2 రెడ్డి శ్రీనివాసరావు తదితరులు హాజరు కాగా పట్టు శాలువాలతో వారిని సన్మానించారు.

# విజయమ్మ స్థానంలో భారతి..?



గుంటూరు, అక్టోబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: పార్టీలో సంస్థాగత ఎన్నికలు జరగాలి. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నిర్దేశిత సమయంలో ఎన్నికలు నిర్వహించి తిరిగి పార్టీ కార్యవర్గాన్ని ఎంచుకోవాల్సి ఉంటుంది. కానీ వైసీపీ గత కొన్నేళ్లుగా సంస్థాగత ఎన్నికలను నిర్వహించడం లేదు. దీనిపై కొందరు ఎన్నికల కమిషన్ ను ఆశ్రయించే అవకాశముంది. న్యాయస్థానం గడప కూడా తొక్కే అవకాశాలు కన్పిస్తున్నాయి. 2019 ఎన్నికలకు ముందు వైసీపీ ప్లీనరీ నిర్వహించింది. అయితే మూడేళ్లు గడుస్తున్నా ప్లీనరీ ఊసేలేదు.రాజ్యాంగం ప్రకారం ఏ పార్టీ అయినా ప్రతి రెండేళ్లకు ఒకసారి పార్టీ ప్లీనరీని నిర్వహించాలి. సంస్థాగత ఎన్నికలను కూడా పూర్తి చేయాలి. వైసీపీ 2017లో ప్లీనరీని నిర్వహించింది. ప్రస్తుతం పార్టీ గౌరవాధ్యక్షురాలిగా విజయమ్మ, అధ్యక్షుడిగా జగన్ కొనసాగుతున్నారు. 2019లోనే పార్టీలో తిరిగి ఎన్నికలను నిర్వహించాల్సి ఉండగా ఇంతవరకూ ఆ దిశగా వైసీపీ ఎలాంటి ప్రయత్నాలు చేయడం లేదు.ఎన్నికలు సమీపిస్తున్న వేళ కొత్త కార్యవర్గం ఏర్పాటు చేయడం పార్టీకి కూడా అవసరమే. నామినేటెడ్ పోస్టులు, పదవులు దక్కని వారిని పార్టీ పదవుల్లో నియమించే అవకాశముంది. అయితే మంత్రి వర్గ విస్తరణ జరిగిన తర్వాత పార్టీ ప్లీనరీ ఏర్పాటు చేసే అవకాశాలున్నాయని తెలుస్తోంది. మంత్రి పదవి దక్కని సీనియర్లకు పార్టీ పదవులు అప్పగించాలన్న యోచనలో జగన్ ఉన్నారు. ఈసారి గౌరవాధ్యక్షురాలిగా విజయమ్మను కొనసాగిస్తారా? లేదా? అన్నది కూడా సందేహమే.మరోవైపు వైసీపీ రెబల్ ఎంపీ రఘురామ కృష్ణరాజు పార్టీ సంస్థాగత ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. తాను అధ్యక్ష పదవికి పోటీ చేయనున్నట్లు కూడా ప్రకటించారు. ఆయన సంస్థాగత ఎన్నికలను నిర్వహించకపోవడంపై ఎన్నికల కమిషన్ కు కూడా ఫిర్యాదు చేసే అవకాశముంది. పొరుగు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ సంస్థాగత ఎన్నికలను పూర్తి చేసుకుంది. దీంతో జగన్ కూడా పార్టీ సంస్థాగత ఎన్నికలకు సిద్ధమవుతున్నారని చెబుతున్నారు. బహుశ వచ్చే ఏడాది జూన్ నెలలో జరిగే అవకాశాలున్నాయి.

## అమిత్‌షాకు వైసీపీ, టీడీపీ ఎంపీల పోటా పోటీ ఫిర్యాదులు..

(మొదటి పేజీ తరువాయి)

'చంద్రబాబు స్కూల్ ఆఫ్ అఫెన్సివ్ లాంగ్వేజ్ ప్రమోషన్' ఈ పనిలో నిమగ్నమైందని అన్నారు. దుర్భాషలాడడంపై కఠిన చర్యలు తీసుకునేలా అశ్లీలత, అసభ్యతను నిరోధించే చట్టాలను మరింత పటిష్టపర్చాలన్నారు. టీడీపీ నేత పట్టాభి ఉపయోగించిన భాష మైనర్లను ప్రభావితం చేసేలా ఉన్నందున అతనిపై ఫోక్సో చట్టం కింద విచారణ జరిపాలని లేఖలో పేర్కొన్నారు. చంద్రబాబు రాజకీయ అశ్లీలత, సామాజిక అసభ్యతను ప్రోత్సహిస్తున్నారు. రోజువారీ పరిణామాలను తప్పుగా ప్రమోట్ చేస్తున్నారని గోరంట్ల మాధవ్. ఇక కనకమేడల రవీంద్రకుమార్ మాత్రం కేవలం మాటల రూపంలోనే అమిత్‌షాతో మాట్లాడారు. వైసీపీ ఎంపీ ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదును తీసుకుని ముందుకు వెళ్తున్న సమయంలో టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ కూడా మాటల రూపంలో ఫిర్యాదు చేసినట్లుగా సమాచారం.

## భరోసా ఇచ్చిన సప్తగిరి బ్యాంక్ చైర్మన్



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి: ఇటివల సప్తగిరి గ్రామీణ బ్యాంకు విరపనేనిగూడెం శాఖలో "ఎఫ్ డి" ల విషయం మై వచ్చిన కథనాలపై ఈ రొజు సప్తగిరి బ్యాంక్ చైర్మన్ ఎ ఎస్ ఎన్ ప్రసాద్ విరపనేనిగూడెం లోని శాఖకు విచ్చేసి, ఖాతాదారులతొ సమవెశం జరిపి వారి డిపాజిట్లకు ఎటువంటి ఇబ్బంది ఉండదని భరోసా యిచ్చినారు.ఈ బ్యాంకు కేంద్ర ప్రభుత్వ రంగ బ్యాంకు అని, ఖాతాదారులు సేవలకు ఎటువంటి ఇబ్బంది ఉండదని భరోసా యిస్తూ,మీరు మునుపటి వలె భ్యాకు వ్యాపారాన్ని ప్రస్తుతం ఉన్నా రు.70 కోట్ల నుండి రు.100 కోట్లకు చేయుటకు సహకరిచవలసినదిగా కోరినారు.ఖాతదారులు లేవనెత్తిన ప్రశ్నలకి సంతృప్తి కరమైన సమాధానాలు యిచ్చినారు.

## సెయింట్ ఆన్స్‌లో మెగా రక్త దాన శిబిరం



చీరాల(ఒంగోలు) అక్టోబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: : సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, యన్. యస్.యస్ విభాగము, మరియు పోలీసు శాఖ వారి ఆధ్వర్యములో, గురువారం కళాశాలలో రక్తదాన శిబిరము నిర్వహించినట్లు, కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు మరియు కరస్పాండెంట్ యస్.లక్ష్మణరావు సంయుక్తముగా తెలిపారు. పోలీసు అమర వీరుల వారోత్సవాలలో భాగముగా పోలీస్ శాఖ మరియు కళాశాల యన్.యస్.యస్ విభాగము వారి ఆధ్వర్యములో, నిర్వహిస్తున్న మెగా రక్తదాన శిబిరాన్ని, కళాశాల ప్రధాన అధ్యాపకులు డా.మొయిద వేణు గోపాలరావు ప్రారంభించారు. పోలీసుల అమరవీరుల త్యాగాలను నిరంతరం స్మరించుకోవాలని విధ్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భముగా ప్రధాన అధ్యాపకులు మాట్లాడుతూ, అన్ని దానములలో కెల్ల రక్తదానము మిన్న, మరియు ప్రాణదానముతో సమానమని విద్యార్థులకు తెలియజేశారు. రక్తదానికి విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు రావటం అభినందనీయమని, ఆపదలో ఉన్నవారి ప్రాణాలు కాపాడేందుకు, రక్తదానం దోహదపడుతుంద న్నారు.ఈ మెగా రక్త దాన శిబిరమునందు 100మంది విద్యార్థులు, పోలీసు శాఖ వారు, సచివాలయ సిబ్బంది, మహిళా పోలీసు స్వచ్ఛందముగా రక్త దానం చేశారు. డి.యస్.పి. పి.శ్రీకాంత్, రూరల్ సి.ఐ.రోశయ్య, యస్.ఐ.సుబ్బారావు, వేటపాలెం ఎ.యస్.ఐ.రవి, చీరాల ఎరియా ప్రభుత్వ వైద్యశాల బ్లడ్‌బ్యాంక్ ఇన్‌చార్జి డా.పి.సుబాషిణి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు. ఈ రక్తదానశిబిరమును యన్.యస్.యస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ యం.పవన్, యన్.యస్.యస్.కో ఆర్డినేటర్లు డి.జ్యోతిస్వరూప్, ప్రణయ్ జోషి పర్యవేక్షించారు.

## సెయింట్ ఆన్స్ స్కూల్లో నూతనంగా ఎన్‌సీసీ ప్రారంభం




చీరాల(ఒంగోలు) అక్టోబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: : ఎన్‌సీసీ లో చేరడం వలన ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, ఎస్సీసీ నేర్చుకుంటే, చదువుతో పాటు విద్యార్థిని, విద్యార్థులలో మానసిక పరిపక్వత వృద్ధి చెందడమే కాకుండా, లక్ష్యం దిశగా పయనిస్తారని, 23 (ఎ) ఆంధ్రా బెటాలియన్ ఎన్సీసీ కమాండ్ ఆఫీసర్ జె. కుమార్ అన్నారు. స్థానిక మరియమ్మపేటలోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో, నూతనంగా అనుమతి పొందిన నేషనల్ కెడెట్ కోర్ (ఎన్సీసీ)ని గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా, ఎన్‌సీసీ 23 (ఎ) బెటాలియన్ కమాండ్ ఆఫీసర్ కుమార్ పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన విద్యార్థిని, విద్యార్థులనుదేశించి మాట్లాడారు. ప్రైవేటు పాఠశాలల స్థాయిలో ఎన్‌సీసీ ఏర్పాటుకు ఎక్కడా అనుమతులు లేవని మొట్టమొదటిసారి,ఈ పాఠశాలకు మాత్రమే అనుమతులు వచ్చాయని తెలిపారు.సమాజంలో ఏవిధంగా మసలుకోవాలో మానవ విలువలు పెంపొందించుకోవాలనే విషయాలపై, పట్టు సాధించవచ్చునని తెలిపారు. ఉన్నత చదువులు చదివేందుకు, ఆర్మీ, పోలీసు, నేవీ, ఎయిర్ ఫోర్స్ వంటి సంస్థలతో పాటు, అన్ని ప్రభుత్వశాఖలలో ఉద్యోగాలు పొందేందుకు రిజర్వేషన్ సౌకర్యం ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎన్‌సీసీలో చేరి, మంచి భవిష్యత్తును అందిపుచ్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు. స్కూలు కరస్పాండెంట్ లిల్లీ షర్మిల, ప్రిన్సిపాల్ జీనా జేవియర్ మాట్లాడుతూ, స్కూలుకు ఎన్సీసీ హెూదా రావడం ఎంతో ఆనందంగా ఉందని, ఇది శుభ పరిణామమని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమానికి ముందుగా ఎన్‌సీసీ కమాండ్ ఆఫీసర్ కుమార్‌కు, స్కూలు విద్యార్థులు గౌరవ వందనం అందించారు. స్కూలుప్రాంగణంలో ఆయన ఎన్సీసీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్కూలు విద్యార్థులచే ఏర్పాటు చేసిన నృత్య, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఆర్బీఎం చర్చి ఫాదర్ జంగిలి ఏసురత్నం, పొన్నూరు సెయింట్ ఆన్ స్కూలు ప్రిన్సిపాల్ సిస్టర్ జాన్సీ స్కూలు కరసాండెంట్ సిస్టర్ షర్మిల, స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ జీనా జేవియర్స్, వైస్ ప్రిన్సిపాల్ సింతియా, ఎన్‌సీసీ ఇన్‌స్ట్రక్టర్ జి.గోపి, పీఈటి.బోయిన దనుంజయ, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆమోదం తెలిపిన కేబినెట్

(మొదటి పేజీ తరువాయి)

రూ.2.49 చొప్పున ఏడాదికి 17 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ కొనుగోలు ప్రతిపాదనకు ఆమోదం తెలిపిన కేబినెట్

సినిమాటోగ్రఫీ చట్టసవరణ ప్రతిపాదలకు కేబినెట్ ఆమోదం.

2021 జనాభా గణనలో బీసీ జనాభాను కులాల వారీగా గణించాలని కేంద్రాన్ని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేసే ప్రతిపాదనకు ఆమోదం

అగ్రవర్ణాల సంక్షేమం కోసం ప్రత్యేక శాఖ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం

కొత్తగా జైన్ కార్పొరేషన్, సిక్కు కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం

వైద్య, ఆరోగ్యశాఖలో భారీగా ఉద్యోగాల భర్తీకి కేబినెట్ ఆమోదం

రాష్ట్రంలో 5చోట్ల సెవన్ స్టార్ పర్యాటక రిసార్ట్‌ల ఏర్పాటు కోసం భూముల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం

పీపీపీ విధానంలో శిల్పారామం అభివృద్ధికి కేబినెట్ ఆమోదం

విశాఖలో తాజ్ వరుణ్ బీచ్ ప్రాజెక్టుకు ఆమోదం తెలిపిన కేబినెట్

జయలక్ష్మీ నరసింహ శాస్త్రి గుండ్లూరు ట్రస్ట్‌కు, అనంతపురం జిల్లా బొమ్మేపర్తిలో 17.49 ఎకరాల కేటాయింపునకు ఆమోదం

శ్రీశారదా పీఠానికి కొత్త వలసలో 15 ఎకరాల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం

## ఆర్యన్ ఖాన్‌కు బెయిలు

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పుడు ఎట్టకేలకు ఆర్యన్ కు బెయిల్ లభించడంతో షారుఖ్ కుటుంబసభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. షారుఖ్ ఖాన్ కుమారుడు ఆర్యన్ ఖాన్ గత కొద్దిరోజులుగా ముంబయి అర్థర్ రోడ్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. డ్రగ్స్ కేసులో అతనికి బెయిల్ దొరకలేదు. దీంతో జైలు జీవితం గడుపుతున్నాడు.ముంబై క్రూయిజ్ డ్రగ్స్ కేసులో ఆర్యన్ ఖాన్‌కు బాంబే హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్‌కు అనుకూలంగా న్యాయవాదులు అమిత్ దేశాయ్, ముకుల్ రోహత్గీ న్యాయమూర్తి సాంబ్రే ముందు హాజరయ్యారు. అర్బాజ్ మర్చంట్ కేసుపై కోర్టులో పోరాడుతున్న లాయర్ అమిత్ దేశాయ్ ఆర్యన్ ఖాన్ బెయిల్‌కు అనుకూలంగా వాదనలు ప్రారంభించారు. మంగళవారం కూడా ఎన్‌సీబీ, ఆర్యన్‌ఖాన్‌ల న్యాయవాదులు కోర్టులో గట్టి వాదనలు వినిపించారు. ఆర్యన్ ఖాన్‌కు బెయిల్ మంజూరు చేయడాన్ని NCB తీవ్రంగా వ్యతిరేకించినప్పటికీ.. ముకుల్ రోహత్గీ ఆర్యన్ ఖాన్ అరెస్టును ప్రశ్నించారు. అర్బాజ్ మర్చంట్ తరఫు న్యాయవాది అమిత్ దేశాయ్.. "మీరు ఆర్యన్ ఖాన్ అరెస్ట్ మెమో చూడండి. అరెస్టుకు సంబంధించి ఎన్‌సీబీ వద్ద సరైన ఆధారాలు లేవు. చేయని నేరాలకు అరెస్టులు చేశారు. అర్బాజ్ నుంచి 6 గ్రాముల చరస్ మాత్రమే స్వాధీనం చేసుకున్నారు. NCB తాను మాట్లాడుతున్న కుట్రను నిరూపించడానికి కోర్టు ముందు వాట్సాప్ చాట్ దాఖలు చేసింది. ఈ చాట్‌లకు అరెస్ట్‌కి ఎలాంటి సంబంధం లేదు. NCB ఈ సాక్ష్యం 65 కింద కోర్టులో చెల్లదు. ఫోన్ స్వాధీనం చేసుకోలేదు కానీ రిమాండ్ కాపీలో పేర్కొన్నారు.

## ప్రజల సంపదను సంపన్నులకు దోచిపెడుతున్న కేంద్రం: వామపక్షాలు డిమాండ్



**ఘంటశాల, ప్రజాపాలన:** కేంద్రంప్రభుత్వం ప్రజల సంపదను సంపన్నులకు దోచిపెడుతుందనీ వామపక్షాలు మండిపడ్డాయి. గురువారం పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసరాల ధరలు తక్షణమే తగ్గించాలనీ వామపక్ష పార్టీల అధ్వర్యంలో ఘంటశాల సత్రవ సెంటర్‌లో నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా వామపక్ష నేతలు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలనీ, ధరలను అదుపుచేయలేని చేతకాని కేంద్రప్రభుత్వం పరిపాలన చేయటానికి వీలులేదనీ వెంటనే దిగిపోవాలనీ డౌన్, డౌన్ అంటూ వామపక్ష నేతలు నినాదాలు తెలియజేసారు. ఈ నిరసనలో సి.పి.ఐ. జిల్లా చేనేత కార్మిక సంఘం మాజీ అధ్యక్షులు కోదాటి నాగయ్య, సి.పి.ఐ. నాయకులు పెద్దిరాజులు, సి.పి.యం. మండల కార్యదర్శి వాకా రామచంద్రరావు, సి.పి.యం. నాయకులు భలే రమేష్ కొండపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## డీసీఎంఎస్ చైర్మన్ వేంద్ర వెంకటస్వామికి సన్మానం



ఏలూరు, అక్టోబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం మండలం వి ఎన్ పురం గ్రామం లో జరిగిన "ప" "గో" జిల్లా గౌడ శెట్టిబలిజ సంఘం అభినందన సన్మాన సత్కార సభ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న పశ్చిమ గోదావరి జిల్లా గౌడ, శెట్టిబలిజ, శ్రీశయన, యాత, ఈడిగ అధ్యక్షులు మరియు "ప" "గో" డీసీఎంఎస్ చైర్మన్. వేంద్ర వెంకట స్వామి గౌడ శెట్టిబలిజ సోదరులు గజ మాలతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ సభ లో అతిధులు జడ్పిటిసి నరసింహ రావు గారు మరియు గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరావు గౌడ శెట్టిబలిజ సోదరులు హృదయపూర్వకంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ కేతా నాగబాబు ఎంపీటీసీ, వీరవల్లి శ్రీనివాస్ గారు, %వఇ% సర్పంచ్ కుడిపూడి సత్య నారాయణ గారు , %వఇ ఎజ్౮% పెచ్చేట్టి పవన్ కుమార్ గారు , బొంతు శ్రీనివాస్ రావూరి విజయ్ తదితరులు పాల్గొన్నారు..

## నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిసిన అబ్బయ్య చౌదరి




ఏలూరు అక్టోబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమగోదావరి జిల్లా దెందులూరు నియోజకవర్గం శాసనసభ్యులు కొఠారి అబ్బయ్య చౌదరి కొఠారు రామచంద్రరావు వారి ఆశీస్సులతో ఏలూరు మండలం చాటపర్రు గ్రామం పెళ్లి రోజు జరుపుకుంటున్న చాటపర్రు సర్పంచి గుడిపూడి రఘు గారికి వారి సతీమణి హృదయపూర్వక పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఏలూరు మండల జెడ్ పి టి సి మండల సరస్వతి కొండలరావు ఎంపీపీ శ్రీనివాసరాజు అధ్యక్షులు తేరా ఆనంద్ ఇంచార్జ్ కూచిపూడి బాపనయ్య కొల్లేరు నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వివిధ కార్పొరేషన్ డైరెక్టర్ లు సొసైటీ చైర్మన్లు వైస్ ఎంపీపీ దెందులూరు నియోజకవర్గంలో అభిమానులు వైఎస్ఆర్సిపి అభిమానులు తదితరులు వారికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు..

## రైతుల పక్షపాతి సీఎం వైఎస్ జగన్: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



పెనుగంచిప్రోలుఅక్టోబర్28ప్రజాపాలనప్రతినిధి:రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డ ని రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సా మినేని ఉదయభాను అన్నారు. గురువారం పె ను గం చిప్రోలు గ్రామంలోని వైఎస్ఆర్ రైతు భరోసా కేం ద్రం - 2 వద్ద మండలంలోని అనిగండ్లపాడు గ్రామానికి చెం దిన సామినేని ప్రసాద్ రైతు మిత్ర గ్రూప్ సభ్యుల కు వై ఎస్ఆర్ యంత్ర సేవా పథకం ద్వారా సబ్సిడీపై మం జూరైన వరికోత యంత్రాన్ని ఆయన ప్రారంభిం చారు. అనంతరం గ్రామంలో నవరత్నాలు - పేదలం దరికీ ఇ ళ్ళు కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదా రులకు ఇళ్ళ పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధు లు, వైఎ స్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్త లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ రహమాన్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఉదయభాను



జగ్గయ్యపేట అక్టోబర్ 28 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణానికి చెందిన రిటైర్డ్ ఎస్సై సయ్యద్ అబ్దుల్ రహమా న్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు.వా రి మృతదేహాన్నిరాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శా సనసభ్యులు సామినేని ఉదయభానుసందర్శించి పూ లమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మున్నేరు ఆయకట్టు పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ అక్టోబర్ 28 ప్రజా పాలనప్రతినిధి:మున్నేరు ఆయకట్టు మాగాణి ప్రాంతంలో ఎదుర్కొంటున్న సమ స్యలను రైతులు దానికి ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వె ళ్లగా స్పందించిన ఎమ్మెల్యేఅధికారులను వెంటబెట్టు కుని స్వయంగా పంటపొలాలను పరిశీలించారు. ఆ యకట్టు ప్రాంతమంతా కలియతిరిగి పంట పొలాల ను పరిశీలించి ,రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ భారీగా వర్షాలు పడినప్పుడు మున్నేటి కి నీటి ప్రవాహం పెరిగినప్పుడల్లా ఒడ్డున ఉన్న పొలా లు కోతకు గురై పంట నష్టం జరుగుతుందని ,అదేవి ధంగా శనగపాడు సప్లై ఛానల్ ద్వారా నీటి ప్రవాహం లో నిరంతరం ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ,గు ర్రపు డెక్క -ఇసుకమేట కారణంగా పంట పొలాలకు నీరు సరిగా అందడం లేదని ,శనగపాడు సప్లై ఛానల్ అభివృద్ధి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు మాట్లాడుతూ శనగపాడు సప్లై ఛానల్ అభివృద్ధికి తీసుకోవాల్సిన చ ర్యలపై ఇప్పటికే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పలు నివేదికలు పంపడం జరిగిందని ,త్వరలోనే శనగపా డు సప్లై ఛానల్ అభివృద్ధి చేయడం జరుగుతుందని ,మునేటి ఆయకట్టు ప్రాంతంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పంట పొలాలు సాగు చేసుకు నేందుకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పిం చేందుకు అధికారులతో ఇప్పటికే చర్చించడం జరిగిం దని తెలిపారు ,నీటి ప్రవాహంలో ఇబ్బందులు లేకుం డా చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చా రు ,పంట నష్టం జరిగిన రైతుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారికి మేలు జరిగే విధంగా కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ జే ఈ రాజేష్ ,పెద్దమల్లవీరబాబుఅనాసాగరం ప్రాంత రై తులు ,తదితరులు పాల్గొన్నారు.

## పెరిగినపెట్రోల్, డిజిల్, గ్యాస్ నిత్యవసర ధరలను తగ్గించాలి: సీపీఎం, సిపిఐ



నందిగామ అక్టోబర్ 28 ప్రజా పాలన ప్రతినిధి: సిపి ఎం సిపిఐ లారీ ఓనర్ టాక్సీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలోపెరిగినపెట్రోల్, డిజిల్, గ్యాస్ నిత్యవసర ,ధరలను తగ్గించాలని గాంధీ సెంటర్ నుండి ప్రద ర్శన ర్యాలీగా వెళ్లి పాత బస్టాండ్ మీదుగా భారత్ టాకీస్ సెంటర్ నుండి గాంధీ సెంటర్ చేరుకొని నిరసన చేయ డం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎంమం డల కార్యదర్శి కే గోపాల్ మాట్లాడుతూ బిజెపి కార్పొ రేట్ విధానాలను వ్యతిరేకిద్దాంపెంచిన పెట్రోల్, డిజిల్ , గ్యాస్,నిత్యావసర ధరలను తగ్గించాలని, వైజాగ్ స్టీ ల్ ఫ్లాంట్ ప్రైవేటికరణ అపాలని, ప్రభుత్వ రంగ సంస్థ ల ప్రైవేటికరణ మూడు వ్యవసాయ సాగు చట్టాలను రద్దు చేయాలని, ఎయిడెడ్ విద్యాలయాలను కొనసా గించాలని. జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని. 77వ జీవో రద్దు చేయాలని. బిజెపి కార్పో రేట్ విధానాలను ప్రతిఘటించాలని ఆయన అన్నా రు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు చను మోలు సైదులు, కాసిం, సిపిఐ నాయకులు చుండూ రు సుబ్బారావు, కట్టా చామంతి, సిపిఎం నాయకులు వల్లూరు రవిశేఖర్, కర్రీ వెంకటేశ్వరరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలోమెడికల్ అన్ ఫిట్ అయిన ఉద్యోగుల పిల్లలకు ఉద్యోగం కల్పించాలి



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 28: ఆర్టీసీ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు అనారోగ్య కారణాలతో మెడికల్ అన్ ఫిట్ అయిన వారి కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని మెడికల్ అన్ ఫీట్ అయిన ఉద్యోగులు కోరారు. గాంధీనగర్ స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ పి.డి. 19/215 ప్రకారం ఆర్ టి సంస్థలో పని చేసిన ఉద్యోగాలు మెడికల్ అన్ ఫిట్ అయితే వారి కుటుంబాల్లో వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని జీవో విడుదల చేసిందని ఆ జీవో ప్రకారం తక్షణమే తమ కుటుంబం లో ఉన్నా వారికి ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. ఆర్టీసీ సంస్థ కోసం జీవితాన్ని ధారపోశామని అనారోగ్యం పాలైతే ఆర్టీసీ సంస్థ కూడా సహాయం అందించలేక కనీసం మా వైద్య ఖర్చులు ఖర్చులు కూడా సంపాదన లేక నరకయాతన అనుభవిస్తున్న మని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 170మంది ఉన్నామని మా పిల్లలకు ఉద్యోగం ఇవ్వడానికి సంస్థ నిర్వహించిన విజిలెన్స్ ఎంక్వయిరీ కూడా పూర్తయిందని ఈ విషయమై పలుమార్లు ఆర్టిసి ఎండి ని రవాణా శాఖ మంత్రిని కలిసి పసిడి విన్నవించుకున్నా మని గత నాలుగేళ్లుగా ఆర్టీసీ అధికారులు కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న పరిస్థితిలో మార్పు లేదని తక్షణమే మానవతా దృక్పథంతో మా పిల్లలకు ఆర్టీసీలో నియామకాలు జరపాలని కోరారు..

## పెట్రోల్, డీజిల్, గ్యాస్, ధరలపై రగడ



కంచికచర్ల అక్టోబర్ 28(ప్రజాపాలనప్రతినిధి) పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్, ధరలు తక్షణమే తగ్గించాలని కంచికచర్ల, వీరులపాడు లారీ అసోసియేషన్ అధ్య క్షులు నంబూరి నరసింహారావు (పెద్దబాబు) పేర్కొ న్నారు ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ పి లు పుమేరకు స్థానిక అసోసియేషన్ ఆధ్వర్యంలో నెహ్రూ సెంటర్ వద్ద జాతీయ రహదారిపై గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా పెద్దబాబు మా ట్లాడుతూ ఇటీవలె పెరిగిన డీజిల్ పెట్రోల్ గ్యాస్ సి లిండర్ల ధరలు తక్షణమే తగ్గించాలాన్నారు అలాగే కేం ద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రంగంపై చిన్నచూపు విడనాడాలని ప్రతిరోజు పెరుగుతున్న ధరలకు రవా ణా వ్యవస్థ దిగజారిపోతుందని ని పెట్రోల్ డీజిల్ ఉ త్పత్తుల ధరల వల్ల అన్ని రకాల నిత్యావసర వస్తువు ల ధరలు పెరిగాయన్నారు కంచికచర్ల వీరులపాడు ప రిధిలో 700 లారీలు ఉన్నాయని ఎక్కువమంది ఈ ప్రాంతాల్లో రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు ఇప్పటికైనా నా కేం ద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రం గాన్ని ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు తదనంతరం అం స్థానిక తాసిల్దార్ వి రాజ కుమారి కి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమం లో జనరల్ సెక్రెటరీ వేమా. సురేష్ బాబు, జాయింట్ సెక్రటరీ పెద్దినిడి. లక్ష్మీనారాయణ,దేవిరె డ్డి. శ్రీనివా స రావు, అశోక్ కుమార్,అనువోలు. వాసు,గూత్త వెంక టేశ్వరరావు, సతీష్,శ్రీధర్,సైదా,రాయల. నరసిం హ రావు,నన్నె సాహెబ్, కొల్లికొండ. శేషగిరిరావు,కొ త్త.రా ఘువ, తదితరులు పాల్గొన్నారు

## పుష్పాలంకరణ వేడుకలో మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య



నందిగామ, 28 అక్టోబర్ ప్రజాపాలనప్రతినిధి: నెహ్రూ నగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపం నందు గురువారం ఉదయం నాయిని వారి పుష్పాలంకరణ వేడుకకు మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య హాజరైనారు. ఈకార్యక్రమంలో చిరంజీవి శ్రీ వర్షనికి అ క్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమములో తెదేపా నేతలు పాల్గొన్నారు.

## మిజోరాం గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు కు చిరు సత్కారం



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 28 : మిజోరం రాష్ట్ర గవర్నర్గా నియమితుల్కె తొలిసారిగా విజయవాడ పర్యటనకు విచ్చేసిన డాక్టర్ కంభంపాటి హరిబాబును గురువారం విజయవాడ ప్రెస్క్లబ్ అధ్యక్షులు నిమ్మరాజు చలపతిరావు మర్యాదపూర్వకంగా కల్సి, చిరు సత్కారాన్ని అందించారు. గవర్నర్గారి స్వస్థలం ప్రకాశం జిల్లా తిమ్మసముద్రం గ్రామంలోని శ్రీ గోరంట్ల వెంకన్న సంస్కృత కళాశాలలో ఐదేళ్లపాటు భాషా ప్రవీణ చదివి ప్రస్తుతం ఆ కళాశాల పూర్వ విధ్యార్థుల సంఘ గౌరవ అధ్యక్షునిగా వ్యవహరిస్తున్న నిమ్మరాజు ఈ సందర్భంగా "రాష్ట్రంలోని సంస్కృత కళాశాలలన్నీ ఒక్కటిగా మటుమాయమవుతున్నాయని అన్నారు. ఈ దేశంలో సంస్కృత భాషాభివృద్ధికై తిమ్మసముద్రంలోని శ్రీ గోరంట్ల వెంకన్న సంస్కృత కళాశాల కేంద్రంగా సంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పాటయ్యేలా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీ గోరంట్ల వెంకన్న సంస్కృత కళాశాల పూర్వ విధ్యార్థుల కార్యకలాపాల వివరాలు, ఫోటోలతో కూడిన ఓ పుస్తకాన్ని గవర్నర్కు నిమ్మరాజు అందించారు.

### బొద్దాని అఖిల సతీష్ చంద్ర పదవీ స్వీకరణ మహోత్సవము




ఏలూరు అక్టోబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: ఏలూరు దెందులూరు నియోజకవర్గం ఆంధ్రరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఆరోగ్య, వైద్య విద్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రివర్యులుమన ఆళ్ళకాళీకృష్ణ శ్రీనివాస్ (నాని) ఆశీస్సులతో.... దెందులూరు శాసనసభ్యులు కొఠారి అబ్బయ్య చౌదరి రామచంద్ర రావు ఆశీస్సులతో ఏలూరు స్మార్ట్ సిటి ఛైర్ పర్సన్ గాశ్రీమతి బొద్దాని అఖిల సతీష్ చంద్ర పదవీ స్వీకరణ మహోత్సవము విచ్చేసిన కొల్లేరు నాయకులు ముంగర సంజీవ్ కుమార్ పళ్లెం ప్రసాద్ వైసీపీ నాయకులు తదితరులు ఏలూరు వై ఎస్ ఆర్ సి పి నగర అధ్యక్షులు బొద్దాని శ్రీనివాస్ కుమార్తె బొద్దాని అఖిల సతీష్ చంద్ర ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు....


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 29, అక్టోబరు 2021

# 'ఎయిడెడ్' గందరగోళం

రాష్ట్రంలో ఎయిడెడ్ విద్యాలయాలకు గ్రాంటును నిలిపివేయాలన్న ప్రభుత్వ నిర్ణయం పేద విద్యార్థులకు శాపంగా మారింది. విద్యా సంవత్సరం మధ్యలో అమలులోకి వచ్చిన ఈ నిర్ణయం కారణంగా లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరమయ్యింది. ఎయిడ్‌ను నిలిపివేయడం, ఉపాధ్యాయులను, అధ్యాపకులను ప్రభుత్వ సంస్థలకు తరలించడంతో విద్యాసంస్థలు మూసివేయడమో, అన్ ఎయిడెడ్‌గా మారి ఫీజుల మోత మోగించడమో జరుగుతోంది. ఈ కారణంగానే విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున రోడ్లమీదకు వస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఆందోళనలకు దిగుతున్నారు. ప్రభుత్వ వైఖరి ఇదే మాదిరి కొనసాగితే ఈ ఆందోళనలు మరింత ఉధృతం కావడం ఖాయం. గత రెండు సంవత్సరాలుగా కరోనా కారణంగా విద్యారంగం తీవ్రంగా ప్రభావితమైన సంగతి తెలిసిందే. పేద విద్యార్థులపై దీని దుష్ప్రభావం మరింత ఎక్కువగా ఉంది. బడులు మూసివేయడంతో ఆన్‌లైన్ ద్వారా బోధన జరిగినప్పటికీ, ఆ సాంకేతికతను అందిపుచ్చుకునే ఆర్థిక స్థోమత లేని విద్యార్థులు పాఠాలకు దూరమయ్యారు. రాష్ట్రంతో పాటు, దేశ వ్యాప్తంగా జరిగిన అనేక సర్వేల్లో ఈ విషయం స్పష్టమైంది. ఇలా నష్టపోయిన వారిలో అత్యధికులు ఎయిడెడ్ సంస్థల విద్యార్థులే అన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వీరిని ఆదుకోవడానికి, మిగిలిన విద్యార్థులతో సమానంగా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం దానికి భిన్నంగా పెనం మీద నుండి పొయ్యిలో పడేయటం దుర్మార్గం.విద్యారంగం నుండి ప్రభుత్వం తప్పుకుని, ప్రైవేటుకు అప్పగించాలన్న ప్రపంచ బ్యాంకు ఆదేశాల అమలులో భాగంగానే ఎయిడెడ్ విద్యాసంస్థలపై ఈ దాడి జరుగుతోంది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు హయాంలోనే దీనికి బీజం పడింది. 2003 నుండి ప్రతి సంవత్సరం 10 శాతం ఎయిడ్‌ను కోత పెట్టడం అప్పట్లో బాబు ప్రభుత్వం ప్రారంభించింది. ఆ తరువాత వై.ఎస్ హయాంలోనూ కొనసాగిన అదే పద్ధతి జగన్మోహన్‌రెడ్డి పాలనలో పతాక స్థాయికి చేరింది. ఎయిడ్ పూర్తిగా నిలిపివేయాలని నిర్ణయించిన ప్రభుత్వం ఎయిడ్ లేకుండా విద్యాసంస్థలు నడుపుకుంటారా? ప్రభుత్వానికి అప్పచెబుతారా? అని యాజమాన్యాలకు నోటీసులు జారీ చేసింది. కోట్ల రూపాయల విలువచేసే భూములను, భవనాలను ఏ యాజమాన్యమైనా ప్రభుత్వానికి అప్పనంగా అప్పచెబుతుందా? కోట్ల రూపాయల ఆస్తులను సొంతం చేసుకోవడంతో పాటు, అన్ ఎయిడెడ్ సాకుతో భారీగా ఫీజులు పెంచుకునే అవకాశం విద్యాసంస్థల పాలకవర్గాలకు ప్రభుత్వ ఉత్తర్వులతో లభించింది. దీనిని వారు పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ ఉండగా విద్యార్థులు వారి తల్లిదండ్రుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. అన్ ఎయిడెడ్‌గా మారుతున్న విద్యాసంస్థలు నిర్ణయిస్తున్న భారీ ఫీజులు కట్టలేక అనేక చోట్ల తల్లిదండ్రులు తమ పిల్లలను చదువు మాన్పిస్తున్నారంటూ వస్తున్న వార్తలు పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నాయి. ఎయిడెడ్ విద్యాసంస్థల్లోని అన్ ఎయిడెడ్ ఉపాధ్యాయులు, అధ్యాపకుల పరిస్థితీ అయోమయంగా మారింది. అయినా, రాష్ట్ర ప్రభుత్వం తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్ల మాదిరి వ్యవహరించడం ఎంతమాత్రం సబబు కాదు.ఎయిడెడ్ స్కూళ్లలో చదివే విద్యార్థులను ప్రభుత్వ విద్యాసంస్థలకు మారుస్తున్నామంటూ చేస్తున్న ప్రకటనలు ఆచరణలో అమలుకు నోచుకోవడం లేదు. అనేకచోట్ల ప్రభుత్వ సంస్థలు అందుబాటులో లేకపోవడంతో ప్రైవేటును ఆశ్రయించక తప్పనిస్థితి ఏర్పడుతోంది. ఫలితంగా మధ్యాహ్న భోజనం, విద్యా కానుక వంటి ప్రభుత్వ పథకాలు కోల్పోవడంతో పాటు, భారీ ఫీజులు చెల్లించాల్సి వస్తోంది. ఇక ఎయిడ్ కొనసాగిస్తామని చెప్పకుండా యాజమాన్యాలపై ఒత్తిడి చేయడం లేదంటూ ప్రభుత్వ పెద్దలు చేస్తున్న ప్రకటనలు తప్పుదోవ పట్టించేవే. ప్రభుత్వానికి విద్యారంగం మీద, పేద ప్రజల ప్రయోజనాల పరిరక్షణ మీద ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వివాదాస్పదంగా మారిన ఉత్తర్వులను తక్షణం రద్దు చేయాలి. ఎయిడెడ్ విద్యాలయాలను కొనసాగించేలా, వాటిని మరింత బలోపేతం చేసి పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలి. అప్పటికీ విద్యాసంస్థలను నిర్వహించడానికి యాజమాన్యాలు సిద్ధపడకపోతే వాటిని ప్రభుత్వమే స్వాధీనం చేసుకుని నడపాలి. అన్ ఎయిడెడ్ సిబ్బందిని కూడా రెగ్యులర్ చేయాలి. విద్యారంగాన్ని పరిపుష్టం చేయడంతో పాటు, పేదలకు చదువును గ్యారంటీ చేసే ఈ తరహా చర్యల కోసం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పాటు మేధావులు, ప్రజాతంత్ర శక్తులు ఉద్యమించాలి.

# సముచిత నిర్ణయం

పెగాసస్ నిఘా వ్యవహారంమీద దర్యాప్తు చేయడానికి ముగ్గురు స్వతంత్ర నిపుణుల కమిటీని సుప్రీంకోర్టు నియమించడం స్వాగతించవలసిన పరిణామం. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఆర్.వి.రవీంద్రన్ నేతృత్వంలోని ఈ కమిటీ పెగాసస్ వ్యవహారంలో వచ్చిన ఆరోపణలను క్షుణ్ణంగా పరిశీలించి, వ్యక్తుల గోప్యత హక్కు ఉల్లంఘన జరిగిందా లేదా అన్నది నిర్ధారిస్తుంది. ఈ నిఘావ్యవహారంపై సుప్రీంకోర్టు తన ప్రత్యక్ష పర్యవేక్షణలో స్వతంత్ర దర్యాప్తు జరిపించాలంటూ దాఖలైన వ్యాజ్యాలపై విచారణ ముగించి, తీర్పును గతంలోనే రిజర్వులో పెట్టిన విషయం తెలిసిందే. త్రిసభ్య కమిటీ ఏర్పాటుకు సంబంధించిన అవకాశం ఉన్నదని అప్పట్లోనే ప్రధాన న్యాయమూర్తి సూచనప్రాయంగా తెలియచేశారు. కమిటీని ప్రకటిస్తూ పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛ, గోప్యత ఇత్యాది అంశాలపై న్యాయస్థానం చేసిన వ్యాఖ్యలు ఎంతో విలువైనవి.తప్పనిసరి పరిస్థితుల్లో ఈ కమిటీని ఏర్పాటు చేయవలసివచ్చిందంటూ ప్రధానన్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ నేతృత్వంలోని ధర్మాసనం దేశపౌరులపై నిఘాను ఏమాత్రం అనుమతించేది లేదన్నది. పౌరులపై నిఘా, అందులో విదేశీసంస్థల ప్రమేయంపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతున్న స్థితిలో దీనిపై తీసుకున్న చర్యలేమిటో తెలియచేయమని కేంద్ర ప్రభుత్వానికి పలుమార్లు అవకాశం ఇచ్చిన విషయాన్ని న్యాయస్థానం ప్రస్తావించింది. ప్రభుత్వం ఏమాత్రం వివరాలు చెప్పకుండా, అస్పష్టమైన, అసంపూర్ణమైన అఫిడవిట్ సమర్పించినందున కమిటీ ఏర్పాటు నిర్ణయానికి తాము రావలసి వచ్చిందని న్యాయస్థానం అంటున్నది. దేశభద్రత రీత్యా సమాచారాన్ని ఇచ్చేది లేదన్న కేంద్రం వాదనను న్యాయస్థానం పదునైన మాటలతో తిరగ్గొట్టింది. ఆ కవచాన్ని అడ్డుపెట్టుకొని పౌరహక్కులూ స్వేచ్ఛకు భంగం వాటిల్లే చర్యలకు ఉపక్రమించడం సరికాదన్నది న్యాయస్థానం అభిప్రాయం. కోర్టుకు ఆ సమాచారం ఇచ్చినప్పుడు దేశభద్రతకు ప్రమాదం వాటిల్లుతుందనడానికి తగిన ఆధారాలుండాలి తప్ప, అడిగినప్పుడల్లా అదేమాటతో న్యాయస్థానాల నోరుమూయించగలమనుకోవడం సరికాదని న్యాయమూర్తులు స్పష్టంచేశారు. స్పైవేర్ దుర్వినియోగం, వ్యక్తుల ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగిందని పిటిషన్ దారులు అంటున్నప్పుడు, దానిని ఉపయోగించామా లేదా అన్నది ప్రభుత్వం చెప్పనప్పుడు నిజాన్ని నిగ్గుతేల్చగలిగే కమిటీ ఏర్పాటు తప్ప మరోమార్గం లేదని న్యాయస్థానం నిర్ధారణకు వచ్చింది.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ హిందూ, ఇస్లాం, క్రైస్తవ మతాలను కాదని బౌద్ధాన్ని ఎందుకు స్వీకరించారు?

కేవలం హిందూ మతాన్ని మాత్రమే తిరస్కరించండి అని డాక్టర్ అంబేద్కర్ పేర్కొన్నారని మిగిలిన దేవుళ్ళను విశ్వాసించే "ప్రతి మతాన్ని" కూడ ప్రశ్నించారన్న విషయాన్ని ఇతర అన్యమతస్తులు జీర్ణించుకోలేక పోతున్నారు.లిహిందువులు ఎందుకు బౌద్ధమతం వైపు మొగ్గు చూపవచ్చునే కారణాన్ని డాక్టర్ అంబేద్కర్ చెప్పారు. అణగారిన వర్గాలకు బౌద్ధం మతం మానసిక మరియు నైతిక ఉపశమనాన్ని కలిగిస్తుంది. "లక్షలాది వెనుకబడిన తరగతులకు మరియు షెడ్యూల్డ్ కులాలకు, తెగలకు, హిందూ మతం ఏదైనా మానసిక మరియు నైతిక ఉపశమనాన్ని ఇస్తుందా? అది ఎన్నడూ ఇవ్వలేదు. వెనుకబడిన తరగతులు మరియు షెడ్యూల్డ్ కులాలు, తెగలు తమకు మానసిక మరియు నైతిక ఉపశమనానికి ఎలాంటి వాగ్దానం ఇవ్వని హిందూమతం కింద జీవించాలని హిందువులు ఆశిస్తున్నారా? అలాంటి నిరీక్షణ పూర్తిగా వ్యర్థం అవుతుంది." హిందూమతం అగ్నిపర్వతంపై తేలుతోంది. అది ఎప్పటికైనా బద్దలౌతుంది. శక్తిమంతమైన మిలియన్ల మంది తమకు హిందూ మతం చేస్తున్న అవమానం గూర్చి తెలుసుకుని, అది ఎక్కువగా హిందూ మతం యొక్క సామాజిక తత్వశాస్త్రం కారణంగా అని తెలుసుకున్న తర్వాత, తప్పనిసరిగా బహుజనులు హిందూ మతాన్ని విడనాడతారు.లిరోమన్ సామ్రాజ్యంలో క్రైస్తవ మతం ద్వారా అన్యమతవాదాన్ని పడగొట్టడం ఒకటి గుర్తుకు వస్తుంది. అన్యమత వాదం వారికి మానసిక మరియు నైతిక ఉపశమనాన్ని ఇవ్వదని ప్రజలు గ్రహించినప్పుడు, వారు దానిని వదులుకుని క్రైస్తవ మతాన్ని స్వీకరించారు. రోమ్‌లో జరిగినది ఖచ్చితంగా భారతదేశంలో జరుగుతుంది. హిందూ ప్రజలు జ్ఞానోదయం పొందినప్పుడు ఖచ్చితంగా బౌద్ధమతం వైపు మొగ్గు చూపుతారు.లిఅంబేద్కర్ 1936లో తన 'కుల నిర్మూలన' ప్రసంగంలో హిందూ మతాన్ని త్యజించాలనే నిర్ణయాన్ని ప్రకటించారు. కానీ అతను 1956లో మాత్రమే బౌద్ధమతాన్ని స్వీకరించాడు. అంబేద్కర్ ఈ రెండు దశాబ్దాలు ఇతర ప్రముఖ మతాలను అధ్యయనం చేయడానికి గడిపాడు మరియు అతను అన్నింటిలో ఉత్తమమైనదిగా భావించిన ఒకదాన్ని ఎంచుకున్నాడు. ప్రతి మానవుని క్షేమాన్ని దృష్టిలో ఉంచుకునే నైతికంగా మంచి మతం కోసం డాక్టర్ అంబేద్కర్ తపన వారి మూలమైన బౌద్ధమతంలోకి తీసుకువెళ్లింది. బోధిసత్వ బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు వారి అనుయాయులు తమ పూర్వీకుల అనుసరించిన బౌద్ధ మార్గాన్ని అనుసరించడం ద్వారా ఒక బలమైన సాంస్కృతిక పునరుజ్జీవనం ఈ దేశంలో తిరిగి ఏర్పడింది.డాక్టర్ అంబేద్కర్ క్రైస్తవ మతాన్ని కూడా పూర్తిగా తోసిపుచ్చాడు ఎందుకంటే "భారతదేశంలో క్రైస్తవం కూడా కులాలను తప్పించుకోలేదు". దళితులను క్రైస్తవ మతంలోకి మార్చడం వల్ల వారి సామాజిక స్థితిలో ఎలాంటి మార్పులు రాలేదని పేర్కొన్నారు. భారతదేశంలోని క్రైస్తవులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క సలహాలను విస్మరించారు.

(మిగతా భాగం రేపటి నంచికలో..)

# దరాంగ్ ప్రజల వారసత్వాన్ని కొనసాగిద్దాం




అనేక సంవత్సరాలుగా, విద్వేషపూరిత ప్రసంగాల ద్వారా జరిగే హత్యలు వారిని సంతృప్తిపరచలేక పోయాయి. అందుకే పోలీసులచే కాల్చి చంపబడిన రైతు మృతదేహంపై ఒక ఫోటోగ్రాఫర్ గంతులు వేయడాన్ని చూడాల్సి వచ్చింది. అసోంలో, ఆర్.ఎస్.ఎస్, బిజెపి శక్తులు తమ మద్దతుదార్ల మెదళ్ళలో ఏ విధమైన రాజకీయ ద్వేష భావాలను పథకం ప్రకారం జొప్పించడానికి ప్రయత్నించాయో ఈ ఘటన తెలియజేస్తోంది. పోలీసు కాల్పుల్లో చనిపోయాక కూడా, అతని శరీరంపై లాఠీల వర్షం ఆగలేదు. విచక్షణతో, లోతుగా ఆలోచించే వారిని ఈ ఘోర సంఘటన కుదిపివేసింది. భారతదేశంలోనే కాక విదేశాలలో కూడా బహిరంగ నిరసనలకు దారితీసింది. హేమంత్ బిస్వా శర్మ నాయకత్వం లోని బిజెపి ప్రభుత్వం అక్రమ ఆక్రమణల పేరుతో రైతులను వారి భూముల నుండి వెళ్ళగొట్టి, నిరాశ్రయులను చేయటానికి ఉత్సాహ పడుతున్నది. దశాబ్దాలుగా భూమిని సాగు చేసుకుంటున్న రైతులను నిరాశ్రయులను చేయటానికి బలగాలను ప్రయోగిస్తున్నది. ఈ సమస్యకు సంబంధించి గౌహతి హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నప్పటికీ, రైతులకు ముందుగా కనీసం తగిన నోటీసు కూడా ఇవ్వకుండా, ఖాళీ చేయించే ప్రయత్నం జరిగింది. రాజ్యాంగం కల్పించిన అందరికీ సమానత్వం, భద్రత అనే హామీలు దారుణంగా ఉల్లంఘించబడ్డాయి. 77 వేల బిఘాలలో (1 బిఘా14,400 చదరపు అడుగులు) సహకార వ్యవసాయాన్ని ఏర్పాటు చేయటానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, దానివల్ల స్థానిక యువకులకు ఉపాధి, ఉద్యోగాలు కల్పిస్తామని బిజెపి ప్రభుత్వం నమ్మబలుకుతున్నది. పెద్ద మొత్తంలో భూములను ఆక్రమించుకున్నారని ఆరోపణలు చేస్తూ కుయుక్తులతో, ప్రజలను సామాజికంగా విడదీయడానికి, చిన్న రైతులను భూమి నుండి ఖాళీ చేయించడానికి ప్రయత్నం చేస్తున్నది.అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు డాఎం శివదాసన్, అఖిల భారత న్యాయవాదుల సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు బికాస్ రంజన్ భట్టాచార్య, అసోం క్రిషక్ సభ అధ్యక్షులు గజన్ బర్మన్, కోశాధికారి మసద్దర్ హుస్సేన్, ఎ.ఆర్ సిక్తర్, అసోం ఆలిండియా లాయర్స్ యూనియన్ కార్యదర్శి, ఇతరులు ఒక బృందంగా, అసోం లోని దరాంగ్ జిల్లా సిపాజర్ ప్రాంతానికి చెందిన ఈ ధల్‌పూర్–గోరుఖుటిని సందర్శించాం. మేం ఆ ప్రాంతానికి చేరుకోవడానికి అనువైన రహదారులన్నీ పోలీసుల రక్షణ వలయంలో ఉన్నందున జలమార్గంలో ప్రయాణించాల్సి వచ్చింది.అక్కడ వేలాది మంది ప్రజలు నివాసయోగ్యంకాని ప్రదేశాల్లో నివసించవలసి వస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వ క్రూరమైన దాడులను, నిర్బంధాలను ఎదుర్కొనగలిగే ఎలాంటి ఏర్పాట్లు లేవు! మహమ్మారి సమయంలో పారిశుధ్యం, ఆరోగ్య సౌకర్యాలు తగినంతగా లేకపోవడం వల్ల అంటువ్యాధులు ప్రబలే అవకాశాలు పెరిగాయి. బిజెపి ప్రభుత్వ ఉదాసీనత, దీనితోపాటు 'మియా' (ముస్లింల) ఓట్లు తనకు అవసరంలేదని ముఖ్యమంత్రి నిరంతరం చేసే ప్రకటనలు వీరిని భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఈ విషయాల పట్ల ముఖ్యమంత్రి తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తూ, ఆ ప్రాంతంలోని రైతాంగాన్ని ఖాళీ చేయించడాన్ని సమర్థించుకున్నారు. 4500 భిగాలను ఖాళీ చేయించి, స్వేచ్ఛ కలిగించినందుకు 800 గృహ సముదాయాలను తొలగించినందుకు, అక్రమంగా నిర్మించిన మతపరమైన నిర్మాణాలను, ఒక ప్రయివేటు సంస్థను కూల్చినందుకు...జిల్లా యంత్రాంగానికి, అసోం పోలీసులకు అభినందనలు తెలిపారు. పునరావాసం, పునరావాస ప్రణాళిక విషయంలో పరస్పర అంగీకారం లేకుండా, వేల మంది ప్రజలు బలవంతంగా తొలగినస్తాంటే, ప్రజలెన్నుకున్న ప్రతినిధి ఇలా ఎలా చేయగలుగుతున్నాడు!?అక్రమ వలసదారులనే నెపంతో, సొంత ప్రదేశాల నుండి ప్రజలను ఖాళీ చేయిస్తున్నారు. అంతేగాక ప్రజల మధ్య వైరుధ్యాలను సృష్టించి, ఒకరికి వ్యతిరేకంగా మరొకరిని పురికొల్పి రాష్ట్రాన్ని మతపరంగా విడగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఆ ప్రాంతంలో నివసిస్తూ, జీవనోపాధి పొందుతున్న దాదాపు 1170 కుటుంబాల వారిని ఇప్పుడు బలవంతంగా ఖాళీ చేయించారు. భూమి కోత వల్ల దిగువ అసోం నుండి... ప్రధానంగా బార్పేట, కామరూప్ జిల్లాల నుండి...అనేకమంది ఈ ప్రాంతానికి వలస వచ్చారని నివేదికలు తెలియజేస్తున్నాయి. బ్రహ్మపుత్రా నది వరదల కారణంగా ఎక్కువ మంది పేద రైతాంగ కుటుంబాలవారు ఈ ప్రాంతంలో స్థిరపడ్డారు. ఇదంతా నదీ పరీవాహక ప్రాంతం. అనేక వేలమంది వివిధ రకాల నిబంధనలకు లోబడి ఐదు దశాబ్దాలుగా ఇక్కడ భూమిని సాగు చేస్తున్నారు. ఇఖోనా (వార్షిక వ్యవసాయ హక్కులు లేక ఫైన్ చెల్లిస్తూ పొందే నియమిత కాల పట్టా), తౌజి (ఫైన్ కడుతూ కొనసాగుతున్న ప్రక్రియతో శాశ్వత పట్టా పొందే పద్ధతి), మయాది (తగిన భూమి పత్రాలు కలిగివుండడం) వంటి పాక్షిక చట్టపరమైన ఏర్పాట్లతో చిన్న వ్యవసాయదారులు, వ్యవసాయ కార్మికులు, రోజువారీ కూలీలు, మత్స్యకారులు, చేతి వృత్తిదారులు ఆ ప్రాంతంలో నివాసం ఏర్పరుచుకుని పూర్తి సామరస్యంతో మనుగడ సాగిస్తున్నారు. అసోంకు సంబంధించిన నివేదికల ప్రకారం ప్రధానంగా ఛార్ (నదీ ప్రాంత దీవులు) ప్రాంతంలో 35 లక్షల మంది ముస్లిం ప్రజలు నివసిస్తారని నివేదిక తెలియజేస్తున్నది. పైన తెలిపిన విధంగా చట్టపరమైన ఏర్పాట్లతో లక్షల మంది నదీ పరీవాహక ప్రాంతానికి వెలుపల ప్రభుత్వ భూములలో గానీ, అడవులలో గానీ నివసిస్తున్నారు.

అయినల్ హక్ (50 సంవత్సరాలు) అనేక సంవత్సరాలుగా ఆ ప్రాంతంలో నివాసం ఉంటూ, అక్కడే చదువుకున్నాడు. తమను అక్రమ ఆక్రమణదారులుగా, చట్టవ్యతిరేకమైన బంగ్లాదేశ్ వాసులుగా ముద్ర వేస్తున్నారని అక్కడ నెలకొన్న పరిస్థితులను విలపిస్తూ తెలియజేశాడు. సాయుధ పోలీసులు స్థానిక ఆందోళనకారులపై హింసాత్మకంగా వ్యవహరించడమేకాక, నడుము పైభాగంలో కాల్పులు జరుపుతూ చంపేందుకు ప్రయత్నించారు. చనిపోయినవారికి, గాయపడిన వారికి గాయాలు నడుము పైభాగంలోనే ఉన్నాయి. కొందరు బాధితులకు పొట్టపై, ఛాతీపై, భుజాలపై బుల్లెట్ గాయాలు ఉన్నాయి. పోలీసు దాడిలో విరిగిన తన చేతిని 12 సంవత్సరాల బాలిక హస్నాబా చూపించింది. గడ్డి బీడులో పశువులను మేపుతూ జీవించే 26 సంవత్సరాల సద్దామ్ కు ఛాతీ కింద బుల్లెట్ గాయం వుంది. 13 సంవత్సరాల అష్రాఫుల్, బుల్లెట్లతో ఏర్పడిన రెండు గాయాలను, వాచిన భుజాలను మా బృందానికి చూయించాడు. చనిపోయిన వారి కుటుంబాలకు, అఖిల భారత కిసాన్‌సభ తరఫున ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున అందజేశాం. ఆలిండియా న్యాయవాదుల యూనియన్ కూడా తన వంతు సహాయం చేసింది.బెలియా గార్డ్ ప్రజలు తమ నివాస స్థలాల నుండి బలవంతంగా బయటకు నెట్టివేయబడ్డారు. అసోం పోలీసు బలగాలు వారి భూములను వ్యవసాయానికి పనికిరాకుండా చేశాయి. పంటలను, చెట్లను కూడా మినహాయించలేదు. ఈ విధ్వంసంలో భాగంగా ప్రజల నివాసాలు కూడా కూల్చివేయబడ్డాయి. తమ ఇళ్లను బుల్డోజర్‌తో ధ్వంసం చేయడాన్ని ప్రజలు నిస్సహాయంగా చూస్తుండిపోయారు. వారి వాహనాలు, నీటి పంపులను తగలబెట్టారు. ఆహార ధాన్యాలను కూడా నాశనం చేశారు. ప్రజలు నీటిని తోడుకునే వీలు లేకుండా, గొట్టపు బావులను కూడా పెకిలించి వేశారు. తాము 1975 నుండి ఆ ప్రాంతంలో నివసిస్తున్నామని, ముందుగా తగిన నోటీసులు కూడా ఇవ్వలేదని, తమ వస్తువులను సేకరించుకోవడానికి కూడా సమయం ఇవ్వలేదని, పునరావాసానికి, స్థిర నివాసానికి ఎలాంటి హామీ ఇవ్వకుండా బలవంతంగా నివాసాలను వదిలి వెళ్లిపోవాలని ఆదేశించారని అమీర్ షేక్ అనే వృద్ధుడు తెలిపారు. ఎలాంటి అనుమానం లేకుండా 50 సంవత్సరాల నుండి, భారతదేశ పౌరునిగా ఆ ప్రదేశంలో నివసిస్తున్నామని, ఖాళీ చేయించబడిన ప్రజల వద్ద, భూమి దస్తావేజులు, ఆధార్ కార్డులు, ట్రెజరీలో చెల్లించిన రసీదులు, రేషన్ కార్డులు ఉన్నాయని చెప్పారు. తాము అక్రమ వలసదారులవైతే, 38 అంగన్‌వాడీ కేంద్రాలను, 42 సర్వశిక్ష లోయర్ ప్రాథమిక పాఠశాలలను, హైస్కూళ్లను, 30 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, రెండు ఉప కేంద్రాలను ప్రభుత్వాలు తమ కోసం ఏ విధంగా ఏర్పాటు చేశాయని ప్రశ్నించారు. ఆ ప్రాంతంలో అన్ని పాఠశాలల్లో అస్సామీ బోధనా భాషగా ఎలా ఉన్నదని ప్రశ్నించారు.ప్రజలను ఖాళీ చేయించిన వెంటనే అధికారులు ఆ ప్రాంతాన్ని ట్రాక్టర్లతో దున్నించారు. వారు అక్కడికి తిరిగి రాకుండా రహదారులను మూసివేశారు. అసోం ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంలో మానవతా దృష్టి లేదు. రైతులను అక్రమ వలసదారులన్న ముద్ర వేయకుండా అడ్డుకోవడం లోను, పరస్పర అంగీకారం ప్రకారం స్థిర నివాసం, పునరావాసంతో వారికి జీవనోపాధిని పొందే అవకాశం కల్పించడం లోను, వ్యవసాయ యోగ్యమైన భూమిని సమకూర్చడం లోను ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనబడుతున్నది. వారు ఆ ప్రాంతంలో నివసించడానికి గత కాంగ్రెస్, అసోం గణపరిషత్ ప్రభుత్వాలు అనుమతినిచ్చినప్పటికీ, భూమి యాజమాన్య హక్కును గాని, గృహ వసతినిగాని కల్పించలేదు. ఈ లోపాన్ని బిజెపి ప్రభుత్వం అవకాశంగా తీసుకొని, తమ స్పష్టమైన ప్రణాళికతో వారిపై వేటు వేయడానికి ప్రయత్నిస్తున్నది. ఈ ప్రాంతంలో మతపరమైన విభజనకు సైతం ప్రయత్నం చేస్తున్నది. ప్రత్యేకంగా, ముస్లిం రైతాంగం సాగు చేస్తున్న భూములే లక్ష్యంగా పనిచేస్తున్నది. ఇతర ప్రాంతాలలో గిరిజన ప్రజలను కూడా ఖాళీ చేయించారు. ఇది రైతుల భూములను కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికి పన్నిన కుట్రలో భాగమే.ప్రజాస్వామ్య శక్తుల సత్వర కర్తవ్యం ఏమిటంటే, రైతుల పక్షాన నిలబడి వారిని కష్టాలలో ఆదుకోవడంతో పాటు ఉపశమనం కల్పించాల్సి ఉంది. ద్వేషంతో కూడిన రాజకీయాలను అనుమతించబోమని బలమైన, స్పష్టమైన సందేశాన్ని పంపవలసి ఉంది. తమ సొంత భూమి నుండి వెళ్ళగొట్టబడి, నిరాశ్రయులైన వారికి న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగించాల్సి ఉంది. దరాంగ్ ప్రాంత ప్రజలు బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని ప్రతిఘటించిన సాంప్రదాయం కలవారు. 1894లో పోథోర్ ఘాట్ వద్ద భూమి శిస్తు పెంపునకు వ్యతిరేకంగా నిరాయుధులైన 140 మంది రైతులు ప్రాణాలర్పించిన చరిత్ర దరాంగ్ ప్రజలకు ఉంది. ఆ రైతాంగం యొక్క భూమి హక్కును కాపాడడానికి ఈ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాల్సి వుంది.

# 1.50 కోట్లతో పైప్ లైన్ పనులకు శంఖుస్థాపన చేసిన మంత్రి



మచిలీపట్నం,ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 28, 2021 : మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులపై దృష్టి కేంద్రీకరించి ఆయా సమస్యలను పరిష్కరించడమే ప్రజా ప్రతినిదిగా తన ముఖ్య బాధ్యతని రాష్ట్ర రవాణా, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) పేర్కొన్నారు. కృష్ణాజిల్లా ముఖ్య కేంద్రమైన మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పంపుల చెరువు హెడ్ వాటర్ వర్క్స్ నుండి శారదానగర్ లోని ఓవర్ హెడ్ ట్యాంక్ వరకు 1 కోటి 50 లక్షల రూపాయల వ్యయంతో రెండున్నర కిలోమీటర్ల దూరం కొనసాగే తాగునీటి పైప్ లైన్ నిర్మాణ పనులకు మంత్రి పేర్ని నాని గురువారం ఉదయం 7 గంటల సమయంలో భూమిపూజ నిర్వహించి శంఖుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, స్థానిక శారదానగర్ ప్రాంతంలో మునిసిపల్ ట్యాంకర్ తో నీళ్లు సరఫరా మినహా కుళాయి ద్వారా నీళ్లు లభ్యం అయ్యేవి కావని ఎంతోకాలంగా తాగునీటి ఇక్కట్లు ఆ ప్రాంతంలో అత్యధికమని అన్నారు. ఆ తర్వాత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలోనే ఓవర్ హెడ్ ట్యాంక్ శారదానగర్ లో మంజూరైందని పంపుల చెరువు నుంచి నాటి పైప్ లైన్ పాతది కావడం , వ్యాసార్థం చిన్నగా ఉండటం శారదానగర్ ఓవర్ హెడ్ ట్యాంక్ ను తాగునీటితో నింపేందుకు అత్యధిక సమయం పడుతుందన్నారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన 45 కోట్ల రూపాయల తాగునీటి పథకంలో భాగంగా టైలర్స్ కాలనీ, ఖాలేఖాన్ పేట లలో నూతన ఓవర్ హెడ్ రిజర్వాయర్లు త్వరలో నిర్మాణం కానున్నాయని వాటిని సైతం నీటితో నింపడానికి , శారదా నగర్ ఓవర్ హెడ్ ట్యాంక్ ను వేగంగా నింపడానికి ఈ రెండున్నర కిలోమీటర్ల ప్రత్యేక పైప్ లైన్ నిర్మాణం అత్యవసరమన్నారు. గత కొంతకాలంగా శారదానగర్ , టైలర్స్ కాలనీ, ఖాలేఖాన్ పేట , శివగంగ ప్రాంత ప్రజలు పడుతున్న తాగునీటి ఇబ్బంది తొలిగిపోనున్నట్లు మంత్రి పేర్ని నాని తెలిపారు. ఈ సమస్య పరిష్కారం కోసం నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి , పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు మంత్రి పేర్ని నాని చెప్పారు. ఈ పైప్ లైన్ శంఖుస్థాపన కార్యక్రమంలో మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్లు లంకా సూరిబాబు, తంటిపూడి కవిత, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ ముస్తఫా ( అచ్చాబా ), కార్పొరేటర్లు చిటికెన నాగేశ్వరరావు, మహమ్మద్ రఫీ, షేక్ సాహెబ్, నాలి శారద, మచిలీపట్నం నగర పాలక సంస్థ కమీషనర్ శివరామకృష్ణ, డివిజన్ ఇంచార్జ్ లు బందెల థామస్ నోబుల్, నాలి మాధవ్, ఎం ఇ త్రినాధ్ రావు, ఏ ఇ వర ప్రసాద్, పిల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోలు డీజిలు గ్యాస్ నిత్యవసర వస్తువుల దరలు తగ్గించాలి




కారంపూడి, అక్టోబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణంలోని నాగులేరుబిడ్జీవద్ద సిపిఐ ఆద్వర్యంలో పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసరవస్తువుల దరలు తక్షణమే తగ్గించాలని దర్నా మరియు రాస్తారోకో చేశారు సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులుమరియు కారంపూడి మండల కార్యదర్శి షేక్ సైదా మాట్లాడుతూ కేంద్రం రాష్ట్ర ప్రభుత్వలు తక్షణమే పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర వస్తువులు తగ్గించాలనే డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కారంపూడి పట్టణ కార్యదర్శి నూరెట హనుమంతరావు,రైతుసంఘం ఏరియా కార్యదర్శి కూరాకుల వెంకటశివయ్య,కొదమగుండ్ల సిపిఐ కార్యదర్శి మేకపోతు చినకోటిరెడ్డి,ఓప్పిచర్ల సిపిఐ కార్యదర్శి ఇందూరి శ్రీనివాసరావు,%గూ×ుఖజ% నాయకులు నూనె వెంకటేశ్వర్లు,రైతుసంఘం నాయకులు చౌకాల నాగేశ్వరావు,గాలం శ్రీను,కుర్రా గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సంక్షేమంతోనే సంక్షేమ రాజ్యం

### ఎ.పి.హిస్టరీ అకాడమీ డైరెక్టర్

నెల్లూరు, అక్టోబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: మహిళా సంక్షేమంతోనే సంక్షేమ రాజ్యం ప్రగతి ముడి పడి ఉందని ఆ దిశలో ప్రభుత్వం తో పాటు మహిళా సంఘాలు కృషి చేయాలని ఎ.పి హిస్టరీ అకాడమీ డైరెక్టర్ జక్కిరెడ్డి వెంకట సుబ్బాయమ్మ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక డి.యస్.ఆర్ కళ్యాణ మంటపం( ఆర్ టి సి) నందు నిర్వహించిన విశ్వంభర మహిళా స్టార్ అవార్డు ల కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఒక్కటే ప్రజలకు సంపూర్ణంగా సేవలు అందించలేదని విశ్వంభర లాంటి సంస్థలు వెనుక బాటు కి గురవుతున్న మహిళల కోసం ముందంజ వేయాలని కోరారు., అక్టోబర్ మహిళా సంక్షేమం ను సమిష్టి బాధ్యత గా సమాజం భావించాలని విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ పాలకమండలి సభ్యురాలు చక్కావెంకట నాగ వరలక్ష్మమ్మ కోరారు. విశ్వం భర చారిటబుల్ ట్రస్ట్ నెల్లూరు నిర్వహించిన 2021 మహిళా స్టార్ అవార్డు పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న ఆమె మహిళా శక్తి కి ఎదురే లేదని అన్నారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా ప్రతి మహిళ అన్యాయాలను ప్రతి పాటించే స్థాయి కి ఎదగాలని కోరారు. కేవలం మహిళల ను ప్రోత్సహించే విధంగా విశ్వంభర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తాళ్లూరి సువర్ణ ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఒక్కరి గా సేవా కార్యక్రమం ప్రారంభించి విశ్వంభర ను వివిధ స్థాయిలలో విస్తరింప చేసిన సువర్ణ సేవలను ప్రశంసించారు. రాష్ట్ర న్యాయ విభాగానికి చెందిన అంజనీ దేవి మహిళలను సామాజికంగా మరింత చైతన్య పరచాలని కోరారు. ఇందుకు విశ్వంభర వంటి సేవా సంస్థ లు ఆ దిశలో మహిళా ప్రతినిధులను సమీకరించాలని కోరారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో సేవా రంగాలలో ఉన్న మహిళలకు విశ్వంభర స్టార్ అవార్డు లను పంపిణీ చేశారు. వేడుక లో నెల్లూరు ప్రభుత్వ మెడికల్ కళాశాల కు చెందిన నీతి చంద్రిక, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివజ్యోతి,జెడి ఫౌండేషన్ కావలి కన్వీనర్ మాకినేని అరుణ, మానవహక్కుల సంఘం నేత సుమన, శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ పొన్నగంటి మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యమే సీఎంకు ముఖ్యం: మంత్రి రంగనాధరాజు



ఏలూరు, అక్టోబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు కోటి రూపాయలతో ఆక్సిజన్ ప్లాంట్ దీపక్ నెక్స్ జెన్ ఫీడ్స్ ప్రైవేట్లిమిటెడ్ గ్రూప్ ఆఫ్ అధినేత అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం వారి కుమారులు అడుసుమిల్లి చైతన్య వారు డైరెక్టర్స్ సహాయ సహకారాలతో ప.గో భీమవరం ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు.. కృష్ణాజిల్లా బొమ్మలూరు కు చెందిన దీపక్ నెక్స్ జెన్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం సహకారం తో రూ.కోటి ఖర్చుతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఏర్పాటుచేసిన మెడికల్ ఆక్సిజన్ ప్లాంట్ ను ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమక్షంలో మంత్రి శ్రీరంగనాథరాజు మంగళవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ కరోనా రెండు దశల్లో కూడా అనేకమంది ఆక్సిజన్ అందక చనిపోయారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విమానాల ద్వారా కూడా ఆక్సిజన్ ను తీసుకొచ్చి కరోనా బాధితుల ప్రాణాలను రక్షించారని అన్నారు. ఒకపక్క కోవిడ్ కేర్ సెంటర్లను నిర్వహిస్తూ, మరోపక్క రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన ప్రభుత్వ ఆసుపత్రుల్లో, ప్రైవేట్ ఆస్పత్రులలో వైద్య సేవలు అందించడం జరిగిందని అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా వాసులు దీపక్ నేక్సేజెన్ యాజమాన్యాన్ని అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం వారి కుమారులు చైతన్య వారి డైరెక్టర్ రాష్ట్ర ప్రజలు అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు...

## మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం చేపట్టిన ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో సీఐ కాత్యాయని



కంచికచర్ల అక్టోబర్ 28(ప్రజాపాలన)యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి మీ భవిష్యత్ బంగారు మయం చేసుకోవాలని స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో సీఐ కాత్యాయని పేర్కొన్నారు స్థానిక దీక్ష డిగ్రీ కళాశాల నందు విద్యార్థులకు గురువారం మాదకద్ర వ్యాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సీఐ కాత్యాయని మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో యువత ఎక్కువగా మాదక ద్రవ్యాలకు బానిస అయ్యి వారి బంగారు భవిష్యత్తును పాడు చే సుకుంటున్నట్లు తెలిపారు అలాగే విద్యార్థులు విద్య కు ప్రాధాన్యత ఇస్తూ మీ బంగారు భవిష్యత్తుకు కృషి చేసుకోవాలన్నారు ఎవ్వరు కూడా మాదక ద్రవ్యాలు కు దూరంగా ఉండి తమ భవిష్యత్తు చక్కదిద్దుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఎస్ఐ బాలాజీ, మరియు సిబ్బంది కాలేజ్ ప్రిన్సిపాల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వాలంటీర్ జ్యోతి కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సహాయం అందజేత



బంటుమిల్లి ప్రజా పాలన ప్రతినిధి అక్టోబర్ 28 : బంటుమిల్లి సచివాలయంలో వాలంటీర్ గా పని చేస్తున్న జ్యోతి తన తండ్రి ఇటీవల అకాల మరణం చెందాడు మానవతా దృక్పథంతో బంటుమిల్లి సర్పంచ్ వెంట్రప్రగడ కృష్ణవేణి జ్యోతి కుటుంబాన్ని పరామర్శించి గురువారం ఆమెకు 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సర్పంచ్ భర్త సతీష్ చేతులమీదుగా అందించారు సహాయాన్ని అందించడం పట్ల పలువురు సర్పంచ్ దంపతులను అభినందించారు ఈ కార్యక్రమంలో వై ఎస్ ఆర్ సి పి యువ నాయకులు మహేష్ పంచాయతీ సెక్రెటరీ దాసరి శ్రీనివాసరావు వాలెంటర్ సుబ్రహ్మణ్యం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పాఠశాలలో రికార్డులు ఎప్పటికప్పుడు పక్కగా ఉంచాలి

### ఉర్దూ పాఠశాల ఉప తనిఖీ అధికారి ఎస్.కె ఎండీ ఖాసిం



చందోలు (పిట్టలవానిపాలెం) ప్రజాపాలన : పాఠశాలలో రికార్డులన్ని ఎప్పటికప్పుడు నవోదు చేస్తూ పక్కగా ఉంచాలని ఉర్దూ పాఠశాల ఉప తనిఖీ అధికారి ఎస్.కె ఎండీ ఖాసిం సూచించారు. గురువారం పిట్టలవానిపాలెం మండల పరిధిలోని చందోలు గ్రామంలోని సైదా స్ట్రీట్, రసూల్ పేటలోని ఉర్దూ ప్రభుత్వ పాఠశాలను వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని రికార్డులను తనిఖీ చేసి మాట్లాడారు. ఉర్దూ భాషకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, ఉర్దూ మాధ్యమంలో పిల్లలను చదివించడం పట్ల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉర్దూ భాషను అభివృద్ధి చేసే బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. జగనన్న గోరుముద్ద మధ్యాహ్న భోజన పథకం వినియోగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే జగనన్న విద్యా కానుక కిట్లను 100% పంపిణీ చేసి బయోమెట్రిక్ వేయించిన ప్రధానోపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం పాఠశాలల విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచడం పట్ల ఇరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫైజుల్లా, మహబూబ్ బి, ఉపాధ్యాయులు షకీలా, షబానాలను అభినందించారు.

## స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు తరలిరండి



విశాఖపట్నం,అక్టోబరు28: (ప్రజాపాలన బ్యూరో ) స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా జనసేన పార్టీ నిర్వహించే సభ కు తరలి రావాలని ఆ పార్టీ పక్షనేత, 22వ వార్డు కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ పిలుపునిచ్చారు. ఈ నెల 31 మధ్యాహ్నం 2గంటలకు స్టీల్ ప్లాంట్ ప్రాంగణంలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఉక్కు ఉద్యమానికి మద్ధతుగా చేపట్టబోయే భారీ బహిరంగ సభకు తరలిరావాలని మద్దిలపాలెం ఆర్టీసీ కాంప్లెక్స్ లో ఆయన ప్రయాణికులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మూర్తి యాదవ్ మాట్లాడుతూ విశాఖ హక్కు ఆంధ్రుల హక్కు ఉద్యమంతో సాధించుకున్న స్టీల్ ప్లాంట్ ను కేంద్ర ప్రభుత్వం ప్రయివేటికరణ చేయకుండా పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉత్తరాంధ్ర ప్రజలందరికీ ఉందన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రయివేట్ పరం అయితే ఉత్తరాంధ్ర అభివృద్ధి వెనుక పడుతుందన్నారు. ఎంతో మంది నిర్వాసితులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు పవన్ కళ్యాణ్ నిర్వహించే సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి ఉక్కు ఉద్యమానికి బాసటగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు పెసల శ్రీను, మళ్ల రవి, పీతల తిరుమల, పాలి సందీప్, పీతల భానుప్రకాశ్, నక్క మహేష్, పీతల కిషోర్, గొలగాని ఆనంద్, డొక్కరి అప్పలసూరి పాల్గొన్నారు.

## డీఎల్ కు టీడీపీ క్లియరెన్స్

కడప, అక్టోబరు 28, :డీఎల్ రవీంద్రారెడ్డి మైదుకూరులో తిరిగి యాక్టివ్ అయ్యారు. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేస్తానని ప్రకటించిన తర్వాత మైదుకూరు పట్టణంలో ఆయన ఫ్లెక్సీలు దర్శనమిస్తున్నాయి. తాను ఖచ్చితంగా పోటీ చేస్తానని ప్రకటించడంతో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. డీఎల్ రవీంద్రరెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఆయన బీజేపీ, జనసేన వంటి పార్టీలను చూడరు. తెలుగుదేశం పార్టీ అయితే తనకు గౌరవం లభిస్తుందని డీఎల్ రవీంద్రారెడ్డి భావిస్తున్నారు. టీడీపీ కూడా డీఎల్ చేరితే కొంత ఊపు వస్తుందని భావిస్తుంది. కడప జిల్లాలో తెలుగుదేశం పార్టీ అంతంత మాత్రంగానే ఉంది. ఏ నియోజకవర్గంలోనూ సరైన నేత లేరు. దీంతో డీఎల్ రవీంద్రారెడ్డి వంటి బలమైన నేత పార్టీలో చేరితే జిల్లాలో మాత్రమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా హైప్ వస్తుందన్నది టీడీపీ నేతల అంచనాగా ఉంది. అందుకే డీఎల్ రవీంద్రారెడ్డిని టీడీపీలో చేర్చుకునేందుకు సిద్ధమయ్యారు. ఆయనకు అవసరమైతే మైదుకూరు టిక్కెట్ ను కూడా ఇచ్చేందుకు పార్టీ అధినేత చంద్రబాబు సిద్ధమయ్యారన్న టాక్ విన్పిస్తుంది. డీఎల్ రవీంద్రారెడ్డికి కూడా వేరే ఆప్షన్ లేదు. గత ఎన్నికల్లో వైసీపీకి మద్దతిచ్చినా, టీడీపీ వైపే ఆయన వెళ్లాల్సి ఉంటుంది. శెట్టిపల్లె కుటుంబాన్ని ఓడించడమే డీఎల్ రవీంద్రారెడ్డి ధ్యేయంగా పెట్టుకున్నారు. వైసీపీలో తన అనుచరులకు ఎలాంటి పదవులు దక్కకపోవడమే ఆయన అసంతృప్తికి కారణం. ఇక టీడీపీలో చేరేందుకు డీఎల్ రవీంద్రారెడ్డి మానసికంగా సిద్ధమయినట్లే కన్పిస్తుంది. టీడీపీ నాయకత్వం కూడా పుట్టా సుధాకర్ యాదవ్ కు నచ్చ చెప్పాలని చూస్తుంది. డీఎల్ అయితే రెడ్డి సామాజికవర్గం జగన్ ను కాదని తమవైపు వచ్చిందని రాష్ట్రమంతటా కొంత అడ్వాంటేజీ వస్తుంది. దీంతో చంద్రబాబు డీఎల్ రవీంద్రారెడ్డి ని పార్టీలో చేర్చుకుని టిక్కెట్ ఇచ్చేందుకు సిద్ధమయ్యారని తెలుస్తోంది. త్వరలోనే డీఎల్ రవీంద్రారెడ్డి తాను టీడీపీలో చేరుతున్నట్లు ప్రకటన చేసే అవకాశముంది.

## ముఖ్యమంత్రి జగన్ ఆశయాల మేరకు ఎమ్మెల్యే, ఆయన తనయుడు కృషి - ఆర్ బి కే చైర్మన్ కావూరి రమణారెడ్డి

### ఎన్.ఆర్.జి.యస్. పనులను పరిశీలించిన కేంద్ర బృందం



చీరాల(ఒంగోలు) అక్టోబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతోపాటు, రైతుల సంక్షేమమే లక్ష్యంగా, ముఖ్యమంత్రి జగన్ ఆశయాల మేరకు, ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, ఆయన తనయుడు కరణం వెంకటేష్ కృషి చేస్తున్నారని, ఆర్ బి కే చైర్మన్ కావూరి రమణారెడ్డి అన్నారు. ఎన్.ఆర్.జి.యస్.పనులను పరిశీలించేందుకు, కేంద్రబృందం రావటం హర్షణీయమని, బృందసభ్యుల పర్యటన ద్వారా, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ఆస్కారం ఏర్పడుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.కేంద్ర బృందం ఆధ్వర్యంలో, కావూరి వారి పాలెం పంచాయతిలో ఎన్ ఆర్ జి యస్ పనులను పరిశీలించేందుకు బృంద సభ్యులు పర్యటించారు.పంచాయతీలోని ఎన్.ఆర్.జి.ఎస్ పనులు, పంచాయతీలోని రోడ్లనిర్మాణము, స్వయం సహాయకబృందాల పొదుపు, మొదలగు వాటిని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో చీరాల మండల డెవలప్మెంట్ ఆఫీసర్ సాంబశివరావు, ఆర్ అండ్ బి., జె.ఈ.రమేష్, వెలుగు ఆఫీసర్ సుబ్బారావు, మరియు మండల ఆర్ బి కె అడ్వైజరీ బోర్డ్ అధ్యక్షులు కావూరి రమణారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా శివ శ్రీనివాసరావు ఎన్నిక



బంటుమిల్లి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబరు 28 కృష్ణాజిల్లా బంటుమిల్లి మండలం సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా మాజేటి శివ శ్రీనివాసరావు మూడో సారి ఎన్నికయ్యారు ఆ పార్టీ మండల మూడో మహాసభ కీర్తిశేషులు పోసిన మోహన రావ గంగ నాగేశ్వరరావు ప్రాంగణంలో జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా తూర్పు కృష్ణ కార్యదర్శి రఘు కార్యవర్గ సభ్యులు చౌటపల్లి రవి హాజరయ్యారు బంటుమిల్లి మండలం లో పలు సమస్యల పరిష్కరించాలని కోరుతూ తీర్మానం చేశారు అనంతరం బంటుమిల్లి అంబేద్కర్ సెంటర్లో కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ ప్రదర్శన నిర్వహించారు పెరిగిన పెట్రోల్ డీజిల్ తగ్గించాలని నిరసన వ్యక్తం చేశారు రు రు అనంతరం పార్టీ మండల కార్యదర్శి గా మూడో సారి ఎన్నికైన మాజేటి శ్రీనివాసరావును సిపిఎం పార్టీ కార్యకర్తలు నాయకులు ఘనంగా సన్మానించి అభినందించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరరావు అజయ్ ఘోష్ ధన శ్రీ బొడ్డు నాగరాజు మాజేటి పద్మ ప్రభావతి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## పొన్నూరు లో మిజోరాం గవర్నర్ పర్యటన



పొన్నూరు అక్టోబర్28 ప్రజా పాలన ప్రతినిధి: పొన్నూరు పట్టణం నిడుబ్రోలు లో గురువారం మిజోరం గవర్నరు కంభం పాటి హరిబాబు పర్యటించారు. ఈ సందర్భంగాసైనిక లాంచానాలతో పోలీసులు స్వాగతం పలికారు. దివంగతమాజీ కేంద్రమంత్రి పాములపాటి అంకినీడు ప్రసాద్ ఇంటికి విచ్చేసిన గవర్నర్ హరిబాబు పాములపాటి సతీమణి శివప్రదాదేవిని గవర్నరు దంపతులు పరామర్శించారు. శివప్రదాదేవి మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబు కు స్వయానా అత్తగారు. శివా ప్రదా దేవి కుటుంబ సభ్యుల క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్న గవర్నరు హరిబాబు కొద్దిసేపు ఆమెతో మాట్లాడారు. ఈ సందర్భంగా తెనాలి సబ్ కలెక్టర్ నిధిమినా గవర్నర్ కు ఘనంగా స్వాగతం పలికారు. గవర్నర్ కంభంపాటి హరిబాబు ప్రకాశం జిల్లాలోని తన స్వగ్రామం తిమ్మసముద్రం విచ్చేసి బుధవారం ఒకరోజు అక్కడే వున్నారు. మరునాడు బంధువులను కలిసేందుకు ఆయన పొన్నూరు లోని నిడుబ్రోలు విచ్చేశారు. గవర్నరు ను అనుసరించిన వారిలో సబ్ కలెక్టర్ నిధిమినా తో పాటు బాపట్ల డిఎస్పీ ఏ.శ్రీనివాసరావు, పొన్నూరు తహశీల్దార్ డి.పద్మనాభుడు, తదితరులు ఉన్నారు.

# పరిశ్రమల ఖ్యాతికి వారధి ప్యాకేజింగ్

### మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ స్పెషల్ సెక్రెటరీ ఎస్. కిషోర్



విశాఖపట్నం, అక్టోబర్,28 (ప్రజాపాలన బ్యూరో ):ప్యాకేజింగ్ వ్యవస్థ పరిశ్రమల ఖ్యాతిని పెంపోందిస్తుందని కేంద్ర మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ స్పెషల్ సెక్రెటరీ డాక్టర్ ఎస్. కిషోర్ పేర్కొన్నారు. అచ్యుతాపురం ఏ. పి. ఐ. ఐ. సి భవన్లో గురువారం ఇండియన్ ఇనిన్స్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అనేక సంస్థల ప్రగతికి ప్యాకేజింగ్ విధానం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. తద్వారా ఎగుమతులు కూడా పెరుగుతాయన్నారు. జాతీయ, అంతర్జాతీయ ఉత్పత్తుల సంస్థలు పెరుగుతున్న నేపథ్యంలో ప్యాకేజింగ్ రంగంలో ప్రత్యేక శిక్షణ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీయల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కోర్పరేషన్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జే. వి. ఎన్. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పారిశ్రామిక ప్రగతిని సాధిస్తున్న విశాఖలో కేంద్ర ప్రభుత్వం ప్యాకేజింగ్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చెయ్యడం అభినందనీయమన్నారు. దేశంలో జరుగుతున్న ఎగుమతుల్లో ఆంధ్రప్రదేశ్ వాటా 46 శాతం ఉందన్నారు. సుమారు 16.4బిలియన్ డాలర్లు వ్యాపారం జరుగుతుంది కనుక ప్యాకేజింగ్ రంగానికి చక్కని డిమాండ్ ఏర్పడిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సైతం ఉపాధి అవకాశాలు మెరుగు పరిచే నైపుణ్యం తో కూడిన రంగాలను ప్రోత్సహిస్తున్నారు. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పి. వనమూర్తి మాట్లాడుతూ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్ శిక్షణ కేంద్రాలు యువతకు అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రతిష్టలు తెచ్చిపెడుతున్నాయన్నారు. ఈ రంగంలో ప్రత్యేక కోర్సులను ప్రవేశపెట్టడం ఉపాధికి భరోసా కల్పించడమేనని పేర్కొన్నారు. గవర్నింగ్ బాడీ వైస్ చైర్మన్ ఎన్. ఎల్. ఎన్. రాజు, వరల్డ్ ప్యాకేజింగ్ సంస్థ బ్రాండ్ అంబాసిడర్ ఏ. వి. పి. ఎస్. చక్రవర్తి, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్ చైర్మన్ ఎస్. ఎన్. వెంకట్రామన్,డైరెక్టర్ డాక్టర్ అన్వీర్ ఆలమ్ లు మాట్లాడుతూ 1996లో ఆవిర్భయించిన ఈ సంస్థ దేశం నుంచి ప్రపంచానికి ప్రతిభావంతులైన ఎంతో మంది ప్యాకేజింగ్ నిపుణులను అందించిందన్నారు. ఈ కార్యక్రమం లో ఐ. ఐ. పి. డిప్యూటీ డైరెక్టర్ నటరాజ్, విశాఖకు చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్తలు జి. సాంభశివరావు, పైడా కృష్ణ ప్రసాద్, కుమార్ రాజా, సింబయాసిస్ ఓ. నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముందుకు పడని మూడో రైల్వే పనులు



విశాఖపట్టణం, అక్టోబరు 28,:విశాఖ కేంద్రంగా ఉన్న వాల్తేరు రైల్వే డివిజన్ను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎత్తివేయడమే కాకుండా, ఈ డివిజన్ పరిధిలోని పలు రైలు ప్రాజెక్టుల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. వాల్తేరు పరిధిలో సర్వే పూర్తయి ఏళ్లు గడుస్తున్నా కీలకమైన థర్డ్ లైన్, డబ్లింగ్, ఎలక్ట్రిఫికేషన్ పనుల విషయంలో తీవ్ర తాత్సారం చేస్తోంది. దేశంలోనే కీలకమైన రైల్వే కేంద్రం వాల్తేరు (విశాఖపట్నం). ప్రతి రోజూ 120 రైళ్లు ఈ మహానగరం మీదుగా దేశంలోని వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్నాయి. కోవిడ్-19 వచ్చాక ప్రస్తుతం 90 రైళ్లు నడుస్తున్నాయి. రైళ్ల రద్దీ కారణంగా విశాఖపట్నం అవుటర్లో వాటిని నిలిపేయడం, ట్రాఫిక్ డైవర్షన్ నిత్యకృత్యమైంది. రైలు లైన్ల పనుల్లో కేంద్ర ప్రభుత్వం చొరవ చూపకపోవడమే ఇందుకు కారణంగోపాలపట్నం-విశాఖపట్నం ఎనిమిది కిలోమీటర్ల థర్డ్ లైన్ కోసం 2015లోనే సర్వే పూర్తయినా నేటికీ నిధులు విడుదల చేయలేదు. అప్పట్లో రూ.106 కోట్లు అంచనా వేయగా, జాప్యం కారణంగా ఇప్పుడు నిర్మాణ వ్యయం రూ.160 కోట్లకు పెరిగింది. ఈ లైను పూర్తి కానందున విశాఖపట్నం జంక్షన్కు సమీపాన రైళ్లను గంటల కొద్దీ నిలిపేయాల్సి వస్తోంది. కంచరపాలెం, గోపాలపట్నం, అనకాపల్లి, దువ్వాడ వద్ద ఇది నిత్యకృత్యంగా మారిపోయింది. విజయనగరం-పలాస (బైపాస్ లైన్) సర్వే పూర్తయింది. రూ.1200 కోట్లు అంచనా వ్యయంతో రూపొందించబడిన థర్డ్ లైన్ పనులకు మోక్షం కలగడం లేదు. పాత రైలు ప్రాజెక్టు గోపాలపట్నం-విజయనగరం థర్డ్ లైన్ ఒక్కటే 2014 నుంచి 2021 వరకూ బిజెపి పాలనలో పూర్తయింది. విజయనగరం-టిట్లాగర్ 3వ లైనుకు క్లియరెన్స్ ఇవ్వలేదు. కెకెలైన్ డబ్లింగ్, ఎలక్ట్రిఫికేషన్ రూ.7 వేల కోట్లతో 470 కిలోమీటర్లు జరగాల్సిన ప్రాజెక్టుకు కేంద్ర రైల్వే బోర్డు అనుమతి ఇవ్వలేదు. రూ.1,200 కోట్లతో రాయగడ-కోరాపుట్ 170 కిలోమీటర్ల డబ్లింగ్ పనులకు అతీగతీ లేదు. రైల్వే చరిత్రలో ఏటా రూ.6,500 కోట్లు టర్నోవర్ సాధించడంలోనూ, రైలు ట్రాఫిక్లోనూ కీలకమైన వాల్తేరు రైల్వే డివిజన్ ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల పరిధిలో విస్తరించి ఉంది. ఉత్తరాంధ్రలోని విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళంలోపాటు ఒడిశాలోని కోరాపుట్, రాయగడ, గజపతి జిల్లాలు, ఛత్తీస్గఢ్లోని బస్తర్, దంతేవాడ కూడా దీని పరిధిలోనే ఉన్నాయి. వాల్తేరు రైల్వే డివిజన్ఉసురు తీసిన బిజెపి ప్రభుత్వం, దీని పరిధిలోని పలు ప్రాజెక్టులను చేపట్టకుండా ఉత్తరాంధ్రకు తీవ్ర అన్యాయం చేస్తుండడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి

# గిరిజన హక్కులను కాలరాస్తే సహించం



విశాఖపట్నం, అక్టోబర్ 28 (ప్రజాపాలన బ్యూరో ):గిరిజన ఉద్యోగుల హక్కులను కాలరాస్తే సహించేది లేదని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం, ఆదివాసీ జె. ఎ సి,ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. ఆదివాసీ జేఏసీ,అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం, గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గురువారం పాడేరులో భారీ నిరసన ర్యాలీకి జరిగింది. ఆంధ్రప్రదేశ్,ఒడిశా రాష్ట్రాలనుంచి నిరసన ర్యాలీ కి వస్తున్న ఆదివాసీలను నిరసన ర్యాలీకి రాకుండా అడ్డు కున్నారని గిరిజన సంఘాలు ఆరోపించాయి. భారీ ఎత్తున పాడేరుకు వేలాదిమంది తరలి వచ్చి ర్యాలీని విజయంతం చేశారు.ప్రతీ ఆదివాసీ ఉద్యమ కారులకు జిల్లా కన్వీనర్, కో కన్వీనర్లకు 11మండలాల జేఏసీ కన్వీనర్లు, కో కన్వీనర్లు, అఖిల భారతగిరిజనఉద్యోగుల సంఘం, రూరల్ జిల్లా నుంచి కొయ్యూరు, జి కె వీధి, చింతపల్లి,పెదబయలు, ముంచంగిపుట్టు, అనంతగిరి, అరకువేలి, డుంబ్రిగూడ, హుకుంపేట, జి మాడుగుల, పాడేరు,వి. మాడుగుల చోడవరం, నర్సీపట్నం, సబ్బవరం, దేవరపల్లి, విజయనగరం జిల్లా ఎస్.కోట,తదితర మండలాల కు చెందిన అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం,మండల శాఖ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్సులు వారి బృందం, జేఏసీ కి, ఉద్యోగ సంఘానికి వెన్నంటే ఉంటున్న గిరిజన విద్యార్థి సంఘం(జి ఎస్ యూ ),విద్యార్థి సంఘాలు,ఆదివాసీ మహిళా హక్కుల పరిరక్షణసంఘం, ఆదివాసీ మేధావుల ఫోరమ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, మాజీ మంత్రులు, మాజీ ఎం ఎల్ ఏలు మాజీ జి సి సి చైర్మన్, పంచాయతీ సర్పంచ్ లకు,వివిధ పార్టీల రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు,వివిధ గ్రామాల నుంచి వేలాదిగా తరలివచ్చిన అశేష ఆదివాసీ ప్రజానీకానికి ఆదివాసి సంఘం, అఖిల భారత గిరిజన సంఘం నాయకులు కృత్ణతలు తెలిపారు. ఈ నిరసన ర్యాలీ లో ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు, జిల్లా కన్వీనర్ రామారావు దొర,ముఖ్య నలహాదారులు సోనాయి గంగరాజు, అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోడా సింహాద్రి, ప్రధాన కార్యదర్శి సోమేలి సింహాచలం, రాష్ట్ర ఉపాధ్యక్షులు ముఖి శేషాద్రి, వర్కింగ్ ప్రెసిడెంట్ లోచలి రామకృష్ణ,ముఖి రామకృష్ణ ఉపాధ్యక్షులు పాంగి నందో, కార్యదర్శి నుబ్లారి గురుదొర,అసోసియేట్ అధ్యక్షులు నోగెలి అప్పన్న, టిడబ్ల్యూటియు రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాన్ పడాల్,పలాసి కృష్ణారావు,గౌరవ అధ్యక్షులు కిల్లు గంగన్నపడాల్,టిడబ్ల్యూటియు జిల్లా అధ్యక్షులు కుర్తాడి రామారావు అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం గిరిజన ఉద్యోగుల సంఘం చింతపల్లి అధ్యక్షులు శశి, ప్రధాన కార్యదర్శి గెమ్మెలి మోహన్ రావు, జి కె వీధి మండల అధ్యక్షులు పాతుని రామరాజు, బౌడు గంగరాజు, ముంచంగి పుట్ అధ్యక్షులు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నగేష్ పాత్రుడు పెదబయలు సంజీవ రావు, బాలకృష్ణ, అనంతగిరి మండలం ఎస్ దేముడు, సన్యాసి రావు అరకు వేలి సోమేశ్, మరియు ఆదివాసీ జేఏసీజిల్లా కో కన్వీనర్ కె మన్మధరావు, కోడా అజయ్, కూడ రాధాకృష్ణ,జవ్వాది సూర్యనారాయణ, పండు,గాంధీ 11 మండలాల కన్వీనరర్లు కొకన్వీనర్లు నన్ని జాన్ బాబు, కిల్లో ఆనంద్,దూరు అనిల్ కుమార్,వివిధ పార్టీల రాజకీయ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఆల్ పాస్ ఆనవాయితీ ఉండగా.. కౌన్సిల్ సమావేశం ఎందుకు దండగ...!?

### షరా మామూలే..చర్చ ఏమీ లేకుండానే, అజెండా ఆమోదం డిసెంట్ ఇచ్చిన పదకొండు మంది కౌన్సిలర్లు





చీరాల(ఒంగోలు)అక్టోబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: చీరాల మున్సిపల్ కౌన్సిల్ అజెండాలోని అంశాలకు ఆల్ పాస్ చెప్పింది. గురువారం చీరాల మున్సిపల్ కౌన్సిల్ అత్యవసరసమావేశం జరిగింది. అయితే పెద్దగా చర్చ ఏమీ లేకుండానే,అన్ని అంశాలను ఆమోదించింది. కాగా చీరాల పట్టణంలో కరోనాతోపాటు, డెంగ్యూ కూడా వీర విహారం చేస్తున్న సమయంలో కూడా, మున్సిపల్ కౌన్సిల్ ఈ అంశాన్ని చర్చించకపోవడాన్ని, మరో కౌన్సిలర్ సత్యానందం తప్పుబట్టారు. ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత మున్సిపాలిటీపై ఉందని, దాన్ని విస్మరించడం తగదన్నారు. అయితే మున్సిపల్ చైర్మన్, అధికారులు పెద్దగా వీటిని పట్టించుకున్నట్లు కనిపించలేదు. త్వరత్వరగా కౌన్సిల్ సమావేశాన్ని ముగించి అందరూ నిష్క్రమించారు. హడావుడిగా ముగించడం ప్రజా సమస్యల పైన కనీసం చర్చ లేకుండా, అత్యవసరమంటూ సమావేశం అంటూ కౌన్సిల్ సమావేశం నిర్వహించడం పై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, మున్సిపల్ కమిషనర్ సిహెచ్.మల్లేశ్వరరావు కు డీసెంట్ ఇచ్చారు. 34మంది మున్సిపల్ కార్మికులను తీసివేయగా, వారిలో 17మంది హైకోర్టుకి వెళ్లగా, మిగతా 17మంది కార్మికుల స్థానంలో బలరాంవర్గీయులను నియమించారని,. మిగతా వారిస్థానంలో కూడా, ఎమ్మెల్యే బలరాం వర్గీయులను నియమించుటకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. హైకోర్టులో కేస్ ఉండగా ఎలా కొత్త నియామక అంశాలను అజెండాలో చేరుస్తారని ప్రశ్నించారు. షెడ్యూల్ ప్రకారం కౌన్సిల్ సమావేశం నిర్వహించకుండా, అందులో చర్చకు పెట్టిన అంశాలను, ఆల్ పాస్ అని ప్రకటించేయడం జరిగింది. నిజానికి కౌన్సిల్లో ఎమ్మెల్యే బలరాం వర్గానికి పూర్తి మెజారిటీ ఉంది. ఆటోమెటిక్గా అజెండా ఆమోదం పొందుతుంది. కానీ ఎందుకని మున్సిపాలకులు సమావేశాన్ని నిర్వహించలేదోఅర్థంకావడం లేదు. సమావేశంజరిగితే అజెండాలోని కొన్ని వివాదాస్పద అంశాలపై చర్చ జరిగే అవకాశం ఉన్నందున, దాన్ని తప్పించుకోవడం కోసం ఇలా చేశారంటున్నారు. చీరాల పురపాలక కౌన్సిల్ సమావేశంలో, చర్చించకుండా అల్ పాస్ అని ప్రకటించేస్తున్న వైఖరిని నిరసిస్తూ, వైస్సార్సీపీ పార్టీ విధి విధానాలను అనుసరించకుండా మునిసిపల్ చైర్మన్ చేస్తున్నారని ఆరోపించారు. మునిసిపల్ అజెండాలో 19వ అంశంలో పారిశుధ్య కార్మికులను, కొత్తగా నియమించటం కొరకు కౌన్సిలు లో ఉంచారు. ఇది ఏ విధముగా కరెక్ట్. అని అడిగారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఉద్యోగం చేస్తున్న వారిని ఎలా తీస్తారని ప్రశ్నించారు.అది కేసు కోర్ట్ లో ఉన్నప్పుడు. అని నిరసన వ్యక్తం చేసారు.ఉద్యోగుల ను 34 మంది ని తీసివేసి వారిస్థానంలో కొత్త వారిని చేర్చుకుంటూ, ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన గడియారం స్థంభం దగ్గర నిర్మించిన షాప్స్, పళ్ళుదుకాణాల అంశాలను, వార్డ్ డెవలప్మెంట్ అంశాలను, ప్రజలు కష్టాలను మరియు డెంగ్యూ గురించి మాట్లాడకుండా, అల్ పాస్ అని చెప్పటాన్ని వ్యతిరేకిస్తూ,ఈ అంశం మీద 11 మంది కౌన్సిల్లర్స్, మున్సిపల్ కమిషనర్ నాగ మల్లేశ్వరరావు కు డీసెంట్ ఇచ్చారు. వైస్సార్సీపీ రెబెల్ కౌన్సిలర్స్ సల్లూరి సత్యానందం, పాపిశెట్టి సురేష్, గాజుల ప్రశాంతి, షేక్ రెహమాన్, దానరి శ్రీను, ఉప్పు లూరి శోభానాగి రెడ్డి, జ్యోతి, యండ్రపాటి సునీల్, వైస్సార్సీపీ యువ నాయకుడు యాతం మేరీ బాబు, పాల్గొన్నారు.

# మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబుకి ఘనస్వాగతం







చీరాల(ఒంగోలు)అక్టోబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: మిజోరాం గవర్నర్గా బాధ్యతలు చేపట్టిన తర్వాత, మొట్టమొదటి సారిగా (తన పురిటిగడ్డ సొంత గ్రామమైన ప్రకా శం జిల్లా, నాగులుప్పలపాడు మం డలం తిమ్మ సముద్రం) గ్రామానికి విచ్చేసిన, మిజోరం గవర్నర్ కంభం పాటి హరిబాబు కి , అదే గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు, చీరాల శాసనసభ్యులు కరణం బలరాం కృష్ణ మూర్తి,ఘనమైన స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ పూల మొక్క అందజేసి మిజోరాం గవర్నర్ కంభంపాటి హరిబాబు కు , స్వాగతం పలికారు. జిల్లా ఎస్పీ మల్లికా గర్గ్ పర్యవేక్షణలో పోలీస్ అధికారుల నుండి గవర్నర్ గౌరవ వందనం స్వీకరించారు. బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ మల్లికా గర్గ్ స్వయంగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో చీరాల శాసన సభ్యులు బలరాం తో పాటు ప్రకాశం జిల్లా వైఎస్సార్ సీపీ యువనేత కరణం వెంకటేష్ బాబు, మాజీ మంత్రి కామినేని శ్రీనివాస రావు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి డాక్టర్ వరికూటి అమృతపాణి, స్థానిక శాసన సభ్యులు టిజేఆర్ సుధాకర్ బాబు, చీరాల మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస రావు,వైస్ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు,చీరాల, సంతనూతలపాడు నియోజకవర్గాల వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, తిమ్మసముద్రం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకులో చొరబడి మందుబాబుల హల్‌చల్..



గుంటూరు,అక్టోబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: తెనాలిలో మందుబాబులు పట్టపగలు వీరంగం సృష్టించారు. మురిపాలంలో గల పెట్రోల్ బంకులో ఫర్నిచర్ను ధ్వంసం చేయడంతో పాటు అడ్డుపడిన కానిస్టేబుల్ను చితక్కొట్టారు. కాగా, ఈ దృశ్యాలన్నీ బంకులో ఉన్న సీసీ ఫుటెజీలో రికార్డు అయ్యాయి. దీంతో పెట్రోల్ బంకు నిర్వాహకులు.. పోలీసులకు సమాచారం అందించారు.వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికులను, బంకు సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీసీ ఫుటేజీని పరిశీలిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# కశ్మీరియులకు భరోసా




కేంద్ర హోం మంత్రి అమిత్‌షా మూడు రోజుల పర్యటన జమ్మూ కాశ్మీర్‌లో పెరుగుతున్న రక్తపాతాన్ని ఆపడానికి గానీ, కాశ్మీరీ ప్రజల భద్రతకు కల్పించే ప్రయత్నం జరిగింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారం పుల్వామా చేరుకున్నారు. అక్కడ సీఆర్పీఎఫ్ క్యాంపులో సైనికులతో సమావేశమయ్యారు. 2019లో ఉగ్రవాదుల దాడిలో వీరమరణం పొందిన సీఆర్పీఎఫ్ జవాన్లకు నివాళులు అర్పించి, ఈ లెత్‌పోరా అమరవీరుల స్మారక చిహ్నంలో సీఆర్‌పీఎఫ్ జవాన్లతో కలిసి రాత్రి గడిపారు. హోంమంత్రి అమిత్ షా సోమవారం రాత్రి పుల్వామాలోని సీఆర్పీఎఫ్ క్యాంపులోనే బస చేశారు ఈ సందర్భంగా సైనికుల ఉత్సాహం ఉరకలెత్తింది. ఫిబ్రవరి 14, 2019న పుల్వామాలోని సీఆర్పీఎఫ్ శిబిరంపై తీవ్రవాద దాడి జరిగింది. ఆ దాడిలో 40 మంది సైనికులు అమరులయిన విషయం తెలిసిందే. ఆ తర్వాత పాకిస్థాన్‌లోని బాలాకోట్‌లో భారత్ వైమానిక దాడులు నిర్వహించి పలు ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. పుల్వామా పర్యటనకు ముందు హోంమంత్రి అమిత్ షా శ్రీనగర్‌లోని దాల్ సరస్సు చేరుకున్నారు. ఇక్కడ క్రూయిజ్ ఎక్కి కలర్‌ఫుల్ ప్రోగ్రామ్‌ను ఆస్వాదించారు. ఉగ్రవాదుల భయంతో ఈమధ్య ఇక్కడ విహార యాత్రలు సాగడం లేదు. అందమైన ఆ ప్రదేశంలో మన దేశ హోంమంత్రి క్రూయిజ్ ఎక్కారు. ఇది చాలా ముఖ్యమైన చర్యగా చెప్పొచ్చు. ఎందుకంటే గత కొద్ది రోజులుగా ఉగ్రవాదులు అక్కడ చీకటి అధ్యాయాన్ని ప్రారంభించే కుట్రకు సిద్ధం అయ్యారు. అమిత్ షా పర్యటనతో ఆ కుట్ర భగ్నం అయినట్టే. స్థానికులకు, పర్యాటకులకు ఆత్మవిశ్వసాన్నిచ్చింది ఈ పర్యటన. జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా కూడా హోంమంత్రితో పాటు హాజరయ్యారు. దాదాపు 45 నిమిషాల పాటు ఇక్కడ జరిగిన బోట్ ఫెస్టివల్‌ను అమిత్ షా ఆస్వాదించారు. ఈ పర్యటన ద్వారా కాశ్మీర్‌ను మార్చాలనే సందేశాన్ని దేశవ్యాప్తంగా పంపారు అమిత్ షా. నిజానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడులకు గురవుతోంది. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద మంటతో కాలిపోతోంది. కానీ ఇప్పుడు జమ్మూ, కాశ్మీర్ పురోగతి యొక్క కథను చెబుతోంది. భారీగా భద్రతా బలగాల మోహరింపు, అరెస్టులు, నిర్బంధాల నడుమ అమిత్‌షా చేపట్టిన పర్యటన బిజెపి మతతత్వ ఎజెండాను ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా సాగింది. ఆర్టికల్ 370, 35 (ఎ) రద్దు, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాన్ని రెండు ముక్కలుగా విభజించిన తరువాత మొదటి సారి ఈ ప్రాంతంలో పర్యటనకు వచ్చిన కేంద్ర హోం మంత్రి ఉగ్రవాదుల హింస, మిలిటరీ దాడులతో నలిగిపోతున్న కాశ్మీరీయులకు సాంత్వన చేకూర్చే ఎలాంటి ప్రయత్నమూ చేయలేదు. పైగా విఫలమైన ఉక్కు పిడికిలి వ్యూహాన్ని మరింత గట్టిగా పునరుద్ఘాటించారు. కాశ్మీర్‌లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని రద్దు చేసి, రాష్ట్ర హోదాను, ప్రత్యేక స్వయం ప్రతిపత్తిని తొలగించి రెండు సంవత్సరాలైంది. ఈ కాలంలో జమ్మూ కాశ్మీర్‌ను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పెద్ద బందిఖానాగా మార్చేసింది. ప్రశ్నించేవారిని జైళ్లలో కుక్కడం, రాజకీయ పార్టీల నాయకులను నెలల తరబడి గృహనిర్బంధంలో ఉంచడం, ఫోన్, ఇంటర్నెట్ సేవలను సైతం నిలిపివేయడం వంటి క్రూరమైన అణచివేత చర్యలకు పాల్పడింది. కాశ్మీరియత్‌ను ఒక పథకం ప్రకారం నాశనం చేసింది. తద్వారా కాశ్మీర్ లోయలో మెజార్టీగా ఉన్న ముస్లింలను పరాయీకరణవైపు నెట్టింది. ఇవన్నీ కాశ్మీర్‌లో ఉగ్రవాదం పెరగడానికి హేతువులయ్యాయి. మతం పేరుతో విభజన తీసుకొచ్చి, ముస్లింలను అణచివేసే చర్యలకు హిందూత్వ శక్తులు ఒక వైపు ప్రయత్నిస్తుంటే, మరో వైపు ఉగ్రవాద గ్రూపులు మైనార్టీలను, కాశ్మీరీ యేతరులను లక్ష్యంగా చేసుకుని హత్యలకు తెగబడుతున్నాయి. ఇంకో వైపు ఉగ్రవాదాన్ని అణచివేసే పేరుతో కేంద్రం కాశ్మీరీ పౌరుల ప్రజాతంత్ర హక్కులను, మీడియా స్వేచ్ఛను కబళించేందుకు తెగబడింది. ఈ ముప్పేట దాడిలో అమాయక పౌరులే సమిధలుగా మారారు. 1990ల నాటి భయానక పరిస్థితిని ఇవి గుర్తుకు తెస్తున్నాయి. పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే జమ్మూ కాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేశాక ఉగ్రవాద హింస గణనీయంగా తగ్గిందని హోం మంత్రి ప్రకటించడం ప్రజలతో క్రూర పరిహాసమాడడమే. ఒక్క అక్టోబరులోనే 11 మంది అమాయక పౌరులు ఊచకోతకు గురైతే హింస తగ్గిందని చెప్పడం మంత్రి తెంపరితనాన్ని తెలియజేస్తోంది. ఉగ్రవాదాన్ని మిలిటరీతో అణచివేస్తామని అమిత్‌షా ఎప్పటిలానే వినిపించారు. ప్రజల భాగస్వామ్యం, మద్దతు లేకుండా ఉగ్రవాదంపై పోరాటం విజయం సాధించిన దాఖలాలు ప్రపంచంలో ఎక్కడా కానరావు. జమ్మూ కాశ్మీర్‌లో ఉన్న ప్రత్యేక పరిస్థితుల్లో ఇది మరింత కష్టతరం, క్లిష్టతరం. ఉగ్రవాదంపై పోరాడేందుకు మొట్టమొదట చేయాల్సింది స్థానికుల విశ్వాసాన్ని చూరగొనడం. దీనిలో భాగంగా రాజకీయ ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యం ఉండేలా చూడాలి. అమిత్ షా మిషన్ కాశ్మీర్‌ను మనం అర్థం చేసుకుంటే, దానికి మూడు లక్ష్యాలు ఉన్నాయి– ముందుగా, భద్రతా దళాల నైతికతను పెంచడం. రెండవది, కాశ్మీర్ యువత విశ్వాసాన్ని పొందడం.. మూడవది, కొత్త జమ్మూ కాశ్మీర్‌ను నిర్మించడం. అందుకే జమ్మూ కశ్మీర్‌లో శాంతి నెలకొంటుందని, భయపడవద్దని శ్రీనగర్ వేదికపై నుంచి అమిత్ షా ప్రకటించారు. లోయలో ఉగ్రవాదం తుడిచిపెట్టుకుపోతుంది. దేశ అభివృద్ధిలో జమ్మూ కాశ్మీర్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ప్రభుత్వం మారుతున్న ఆలోచనల ఫలితమే అమిత్ షా పాకిస్థాన్ సరిహద్దులో నిలబడిన సైనికుల మధ్యకు చేరుకుంది. అలాగే బంకర్‌ను పరిశీలించి, అంతర్జాతీయ సరిహద్దులోని చివరి గ్రామంలోని ప్రజలను కూడా కలిశారు. జమ్మూ కాశ్మీర్ పర్యటనలో భాగంగా రెండో రోజు అమిత్ షా మక్వాల్ సరిహద్దుకు చేరుకుని దేశ కాపలాదారులను ప్రోత్సహించారు. అంతర్జాతీయ సరిహద్దులో శత్రువుల కుట్రలను తిప్పికొట్టేందుకు మక్వాల్‌లో సిద్ధం చేసిన 5.3 కి.మీ పొడవునా స్మార్ట్ ఫెన్సింగ్‌ను పరిశీలించిన షా, సైనికుల బంకర్‌కు కూడా వెళ్లి, బంకర్ నిర్మాణం మరియు అక్కడ సైనికులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను కూడా అడిగి తెలుసుకున్నారు.

## వైసీపీ నేతలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు: కనకమేడల

అమరావతి: వైసీపీ నేతలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని టీడీపీ నేత కనకమేడల మండిపడ్డారు. టీడీపీ గుర్తు రద్దు చేయాలని వైసీపీ అడగడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాజకీయాల్లో అసభ్యకర పదజాలాన్ని ప్రారంభించిందే వైసీపీ నేతలని చెప్పారు. చంద్రబాబు ఇంటిపై దాడి ఘటనను జగన్ ఇప్పటికీ ఖండించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జడ్జీలను బూతులు తిట్టినా సీఎం జగన్ స్పందించరని ధ్వజమెత్తారు. రాజ్యాంగ హక్కులను వైసీపీ కాలరాస్తుందన్నారు. దాడులు చేస్తూ అరాచకం సృష్టిస్తోన్న వైసీపీ గుర్తు రద్దు చేయాలన్నారు. వైసీపీ నేతలు అంతర్గత ఉగ్రవాదాన్ని రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు.

## ఏపీలో కొత్తగా 381 కరోనా కేసులు



అమరావతి: రాష్ట్రంలోని కరోనా పరిస్థితులపై వైద్యాధికారులు బులెటిన్ విడుదల చేసారు. ఏపీలో కొత్తగా 381 కరోనా కేసులు నమోదయ్యాయి. తాజాగా కరోనాతో ఒకరు మృతి చెందారు. ఇప్పటివరకు ఏపీలో మొత్తం 20, 65, 235 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఇప్పటివరకు కరోనాతో రాష్ట్రంలో 14,365 మరణాలు సంభవించాయి. ప్రస్తుతం ఏపీలో 4,743 కరోనా యాక్టివ్ కేసులు ఉన్నాయి. కరోనా నుంచి ఏపీలో మొత్తం 20,46,127 మంది రికవరీ చెందారు.

# జూనియర్ ఎన్టీఆరే బ్రహ్మాస్త్రమా..?

విజయవాడ, అక్టోబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: టీడీపీ తన అమ్ములపొదిలో ఉన్న బ్రహ్మాస్త్రాన్ని బయటికి తీసుకొచ్చే సమయం ఆసన్నమైందనే టాక్ విన్పిస్తోంది. టీడీపీ ఆవిర్భవించి దాదాపు నాలుగు దశాబ్దాలు అవుతోంది. సీనియర్ ఎన్టీఆర్ హయాం నుంచి చంద్రబాబు వరకు టీడీపీ ఎన్నో అటుపోట్లను చూసింది. అధికారంలో ఉండటం ప్రతిపక్షంలోకి వెళ్లడం ఆ పార్టీకి కొత్తమే కాదు. అయినా గతంలో ఎన్నడూ లేని గడ్డు పరిస్థితులను టీడీపీ ప్రస్తుతం ఎదుర్కొంటోంది. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రాకపోతే ఆపార్టీ కనుమరుగు అవడం ఖాయమనే ప్రచారం జరుగుతోంది. ఈనేపథ్యంలో చంద్రబాబు ముందుస్తుగా అలర్ట్ అవుతున్నారు. దీనిలో భాగంగానే టీడీపీ అధినేత చంద్రబాబు ఆపార్టీని అధికారంలోకి



తీసుకొచ్చేందుకు అన్నిరకాల వ్యూహాలు రచిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ సింగిల్ గా వెళ్లే సాహసం చేసే పరిస్థితి లేదు. దీంతో రాబోయే ఎన్నికల్లో తమతో కలిసి వచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకునేందుకు సిద్ధమనే సంకేతాలను ఆయన పంపుతున్నారు. ముఖ్యంగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ ను తమతో కలుపుకొని వెళ్లేందుకు ప్లాన్ చేస్తున్నారు. 2014 ఎన్నికల్లో జనసేన, బీజేపీ, టీడీపీ కలిసి పోటీ చేశాయి. 2019లో మాత్రం ఈ పార్టీలు వేర్వురుగా పోటీ చేశారు. ఇదే తమను దెబ్బకొట్టిందని చంద్రబాబు భావిస్తున్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి వ్యూహాల ముందు చంద్రబాబు బలం సరిపోవడం లేదు. ఈనేపథ్యంలో లోకేష్ ను తెరపైకి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. అయితే గత ఎన్నికల్లో లోకేష్ స్వయంగా ఓటమి పాలవడంతో ఆ ప్రయత్నం బెడిసికొట్టింది. ప్రస్తుతం టీడీపీలో గ్లామర్ కలిగిన నేతలు కరువయ్యారు. చంద్రబాబు వియ్యంకుడు నందమూరి బాలకృష్ణ పార్టీలో ఉన్నా ఆయన ప్రభావం పార్టీపై కన్పించడం లేదు. ఆయన ఎప్పుడో ఏం మాట్లాడుతారే ఎవరికీ అర్థం కాదనే ఆపార్టీ నేతలే చెబుతూ ఉంటారు. ఈ నేపథ్యంలోనే టీడీపీకి గత కొంతకాలంగా దూరంగా ఉంటున్న జూనియర్ ఎన్టీఆర్ ను తిరిగి పార్టీలోకి తీసుకొచ్చే ప్రయత్నం చంద్రబాబు చేస్తున్నారని టాక్ విన్పిస్తోంది. టీడీపీ ప్రస్తుతం గడ్డు పరిస్థితుల్లో ఉంది. ఈ అంశాన్ని జూనియర్ కు చంద్రబాబు వివరించే అవకాశం లేకపోలేదు. తన తాత స్థాపించిన టీడీపీ కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని జూనియర్ కు హితబోధ చేయనున్నారు. ఈ సెంటిమెంట్ వర్కౌట్ అవుతుందని చంద్రబాబు బలంగా నమ్ముతున్నారు. ఇప్పటికే చంద్రబాబు ఈవిషయంపై జూనియర్ ఎన్టీఆర్ తో ఫోన్లో సంభాషించినట్లు తెలుస్తోంది. ఎన్టీఆర్ సైతం టీడీపీకి ప్రచారం చేసేందుకు సానుకూలంగా స్పందించినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఎన్టీఆర్ మాత్రం ప్రస్తుతం పలు సినిమాలతో ఫుల్ బీజీగా ఉన్నారు. ఒకవేళ ఆయన టీడీపీకి ప్రచారం చేస్తే కొందరి వాడిగా మిగిలే ప్రమాదం ఉంది. దీంతో ఆయన వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ప్రచారం చేస్తారా? లేదా అన్నది సందేహంగా మారింది. మరోవైపు ఎన్టీఆర్ టీడీపీ తరుపున ప్రచారం చేస్తే వైసీపీ కొంతమేర ఢిఫెన్స్ లో పడే అవకాశం ఉందని టాక్. దీంతో టీడీపీ శ్రేణుల్లో మళ్లీ జోష్ నింపేలా చంద్రబాబు జూనియర్ ను పార్టీలోని ఆహ్వానిస్తారనే టాక్ విన్పిస్తోంది. అయితే చంద్రబాబు ఆఫర్ ను జూనియర్ అంగీకరిస్తారా? లేదా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. రాజకీయంలో ఏదైనా సాధ్యమే కాబట్టి 'జూనియర్' టీడీపీ తరుపున మళ్లీ ప్రచారం చేస్తారో లేదో వేచిచూడాల్సిందే..!

# ప్రశ్నలే.. జవాబు లేవి..?

విజయవాడ, అక్టోబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: ప్రజా సమస్యలపై చర్చించేందుకు ప్రశ్నలు వేయడం శాసనసభ్యుల హక్కు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు వివిధ శాఖల అధికారులు పూర్తి వివరాలతో సమాధానాలివ్వాల్సి ఉంటుంది. అయితే కొన్ని సంవత్సరాలుగా అధికారుల నుండి సంబంధిత సభ్యులకు జవాబులు అందడం లేదు. శాసనసభ సచివాలయం పదేపదే గుర్తు చేసినప్పటికీ అధికారుల్లో స్పందన కనిపించడం లేదు. ఇది తమ హక్కులకు భంగం కలిగించడమేనని ఎంఎల్ఏలు అంటున్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఇచ్చిన జవాబులే కాకుండా కొన్ని ప్రశ్నలకు రాతపూర్వకంగా సమాధానాలు ఇవ్వాల్సిఉంటుంది. ఒక్కోసారి సమయాభావంతోనో ఇతర కారణాలతోనూ సమాధానాలు ఇచ్చినట్లుగానే (డీమ్డ్ టుబి ఆన్సర్డ్) భావిస్తూనే సభను వాయిదా వేస్తుంటారు. అటువంటి సమయంలోనూ సభ్యులకు జవాబులు అందచేయాల్సిఉంటుంది. అన్‌స్టార్డ్ ప్రశ్నలు, షార్ట్ నోటీస్ ప్రశ్నలు, రూల్ 74, రూల్ 344 కింద సభ్యులు అడిగిన ప్రశ్నలకు కూడా జవాబులు రావడం లేదు. కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తరువాత 2019లో జరిగిన రెండో సమావేశాల నుంచి ఐదో విడత సమావేశాల వరకు మధ్యలో అనేక ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉందని శాసనసభ సచివాలయం ద్వారా తెలిసింది. ఇన్ని సంవత్సరాలుగా జవాబులు రాకపోవడాన్ని అసెంబ్లీ సచివాలయం కూడా తీవ్రంగానే భావిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా రాష్ట్ర సాధారణ పరిపాలనశాఖకు అసెంబ్లీ అధికారులు లేఖ రాశారుఇందులో భాగంగా ఎక్కువ ప్రశ్నలు మున్సిపల్, నీటిపారుదలశాఖ, పాఠశాల విద్య, రెవెన్యూ వంటి శాఖల్లోనే ఉన్నట్లు తేలింది. శాసనసభ రెండో సెషన్‌లోనే 26 ప్రశ్నలకు సమాధానాలు ఇంకా రాలేదు. మూడో సెషన్‌లో ఒక్క మున్సిపల్ శాఖ నుంచే 24 సాధారణ ప్రశ్నలకు సమాధానాలు రాలేదు. రెవెన్యూ నుంచి 12, పాఠశాల విద్య నుంచి పది,




నాలుగో సెషన్‌లో అటవీశాఖ, పౌరసరఫరాల శాఖల నుంచి ఆరేసి ప్రశ్నలకు, ఇరిగేషన్‌లో పది, పట్టణాభివృద్ధిలో 12, రెవెన్యూలో 13 ప్రశ్నలకు సమాధానాలు లేకుండా పోయాయి. ఐదో సెషన్‌లో కూడా అనేక ప్రశ్నలకు సమాధానాలు రాకపోగా, ఆరో సెషన్‌లో పౌరసరఫరాల నుంచి 8, పరిశ్రమల శాఖ నుంచి ఏడు, నీటి పారుదల శాఖ నుంచి తొమ్మిది, మున్సిపల్ శాఖ నుంచి 14, పంచాయితీరాజ్ శాఖ నుంచి తొమ్మిది, సాంఘిక సంక్షేమ శాఖ నుంచి పది ప్రశ్నలకు సమాధానాలు రాలేదు. మొత్తం ఆరు సెషన్లలో నక్షత్రేతర ప్రశ్నలు 31 ఇంకా సమాధానాలకు దూరంగా ఉన్నట్లు తెలిసింది. ఈ మొత్తం ప్రశ్నలకు సమాధానాలు పంపించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని, దీనిని అత్యవసర చర్యగా పరిగణించాలని శాసనసభ సచివాలయం కోరింది. శాసనసభలో ఎక్కువ శాతం సభ్యులు కొత్తగా ఎన్నికైన వారే ! వీరికి చర్చల్లో అవకాశం తక్కువగానే లభిస్తోంది. దీంతో నియోజకవర్గ సమస్యలను లేవనెత్తడానికి ప్రశ్నోత్తరాలనే వారు ఆశ్రయిస్తుంటారు. అక్కడ కూడా ఏళ్ల తరబడి జవాబులు రాకపోవడంతో వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. . ఇదే అంశాన్ని పలువురు శాసనసభ సచివాలయం దృష్టికి కూడా తీసుకువెళ్లినట్లు సమాచారం.

# రైతులకు ఈ కామర్స్

అనంతపురం, అక్టోబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: టావ్ ఇ–కామర్స్ ప్లాట్‌ఫామ్ ఫ్లిప్‌కార్ట్ సంచలన నిర్ణయాన్ని తీసుకుంది. రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా కొనుగోలు చేయనుంది. పండ్లు, కూరగాయలను కొనుగోలు చేసి, వాటిని ఇ–కామర్స్ రూపంలో విక్రయించడానికి ఫ్లిప్‌కార్ట్ ముందుకొచ్చింది. అనంతపురం జిల్లాలోని పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి ఫార్మర్ ఫెడరేషన్ రైతులతో ఓ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్‌తో ఇలాంటి ఒప్పందాలను మరిన్ని కుదుర్చుకుంది ఫ్లిప్‌కార్ట్. పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు షెడ్యూల్ ఫిక్స్: మోడీ సర్కార్‌కు సవాళ్లు ఇవే బిహార్‌లోని పూర్ణియాలో గల అరణ్యాక్ అగ్రి ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్, కర్ణాటక కలబురగి జిల్లాలోని నిసర్గ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ, తమిళనాడులోని అంచెట్టి ఎఫ్‌పీసీఎల్‌తో ఈ రకమైన కాంట్రాక్ట్‌ను కుదుర్చుకుందా ఇ–కామర్స్ ప్లాట్‌ఫామ్. దీనితో పాటు ఆంధ్రప్రదేశ్ మహిళా అభివృద్ధి సొసైటీ (అప్మాస్), ఫౌండేషన్ ఆఫ్ డెవలప్‌మెంట్ ఆఫ్ రూరల్ వ్యాల్యూ చెయిన్స్ (ఎఫ్‌డీఆర్‌వీసీ), సహజ ఆహారం ప్రొడ్యూసర్ కంపెనీ (సాపో్క), సమున్నతి, వృత్తి వంటి ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్‌లతో టైఅప్ అయింది. రైతులు పండించే పంటలకు మార్కెట్ రేటుకు అనుగుణంగా చెల్లింపులను జరిపి, వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేస్తుంది. నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను వినియోగదారులకు నేరుగా అందించడంలో భాగంగా– ఫ్లిప్‌కార్ట్ ఈ ఒప్పందాలను కుదుర్చుకుంది. ఈ ఒప్పందాలను కుదుర్చుకున్న జిల్లాల్లో ప్యాకేజింగ్, ప్రాసెసింగ్ యూనిట్లను కూడా నెలకొల్పబోతున్నామని ఫ్లిప్‌కార్ట్ తెలిపింది. ఈ యూనిట్లల్లో గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పిస్తామని స్పష్టం చేసింది. ప్యాకేజింగ్, ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పడానికి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి అనుమతి తీసుకుంటున్నామని పేర్కొంది. అలాగే– ప్యాకేజింగ్, ప్రాసెసింగ్‌లల్లో మహిళలకు శిక్షణ ఇవ్వడానికి టాటా ట్రస్ట్‌తో కలిసి పని చేస్తామని వెల్లడించింది. వ్యవసాయ, వ్యవసాయేతర ఉత్పత్తులకు ఆన్‌లైన్ ద్వారా మార్కెటింగ్, ఉపాధి అవకాశాలను కల్పించడం వల్ల గ్రామీణ స్థాయిలో మహిళలకు ఆర్థిక స్వావలంబనను కల్పించినట్టవుతుందని ఫ్లిప్‌కార్ట్ అభిప్రాయపడింది. ఫ్లిప్‌కార్ట్.. ఈ ఒప్పందాన్ని కుదుర్చుకోవడం పట్ల అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. వ్యవసాయ, ఉద్యానవన ఉత్పత్తులు, కూరగాయలకు ఆన్‌లైన్ మార్కెటింగ్ సంస్థలు భాగస్వాములు కావడం గర్వించదగ్గ విషయమని వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యుడు వీ విజయసాయి రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపునకు ఆయా కంపెనీలు స్పందించాయని చెప్పారు. ఫ్లిప్‌కార్ట్ ఇప్పటికే అనంతపురం జిల్లాలోని పలు మహిళ, రైతు సొసైటీలతో ఒప్పందాలు కుదుర్చుకోవడం శుభపరిణామమని అన్నారు.

# సినిమాసోపు

## రాధే శ్యామ్ సెకండ్ ట్రీట్ కూడా ఆల్ మోస్ట్ ఫిక్స్.!




పాన్ ఇండియన్ స్టార్ ప్రభాస్ హీరోగా పూజా హెగ్డే హీరోయిన్ గా దర్శకుడు రాధా కృష్ణ తెరకెక్కించిన అద్భుతమైన ప్రేమ్ కావ్యం "రాధే శ్యామ్". మరి ఈ చిత్రం నుంచి రీసెంట్ గానే ప్రభాస్ బర్త్ డే కానుకగా ఎప్పుడు నుంచో ఎదురు చూస్తున్న మోస్ట్ అవైటెడ్ టీజర్ రిలీజ్ అయ్యి భారీ రెస్పాన్స్ ని కొల్లగొట్టింది.అయితే ఇక దీని తర్వాత మళ్ళీ ఈ సినిమా నుంచి మరో ఇంట్రెస్టింగ్ టీజర్ ని చిత్ర యూనిట్ సిద్ధం చేస్తున్నారని టాక్ రాగా ఇది కూడా ఆల్ మోస్ట్ ఫిక్స్ అని తెలుస్తుంది. వచ్చే దీపావళి కానుకగా అది ఆ తర్వాత మళ్ళీ అదే నెలలో ఇంకో అదిరే అప్డేట్ ని చిత్ర యూనిట్ రివీల్ చేయనున్నట్టుగా బజ్ వినిపిస్తుంది.ఎలాగో టైం దగ్గర పడుతుంది కాబట్టి ఇక రాధే శ్యామ్ నుంచి వరుస అప్డేట్స్ ముమ్మందు మనం ఆశించవచ్చు. ఇక ఈ భారీ చిత్రానికి జస్టిన్ ప్రభాకరన్ సంగీతం అందించగా యూవీ క్రియేషన్స్ వారు నిర్మాణం వహించిన సంగతి తెలిసిందే.

## మహేష్ సినిమా కోసం పెట్ల ఊహించిన దానికంటే ఎక్కువే!




మన టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా కీర్తీ సురేష్ హీరోయిన్ గా నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ సినిమా "సర్కారు వారి పాట" కోసం అందరికీ తెలిసిందే. దర్శకుడు పరశురామ్ పెట్ల ఈ సినిమాని చాలా ప్రిస్టేజియస్ గా మహేష్ కెరీర్ లో ఓ స్పెషల్ సినిమాగా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. అయితే ఈ సినిమాకు సంబంధించి మ్యూజిక్ కూడా చాలా సూపర్ స్పెషల్ అని తెలిసిందే.సంగీత దర్శకుడు థమన్ తో మహేష్ కి ఇది మరో ప్రాజెక్ట్ కావడంతో చాలా ఎక్కువ అంచనాలే ఉన్నాయి. మరి ఈ విషయంలోనే పెట్ల ఊహించిన దాని కన్నా ఎక్కువే ఇవ్వబోతున్నాడని థమన్ అంటున్నాడు. సర్కారు వారి పాట మ్యూజిక్ నుంచి ఒక పెద్ద అప్డేట్ తోనే రాబోతున్నామని పరశు రామ్ పెట్ల దానిని చాలా పెద్దగా తీర్చిదిద్దారని థమన్ తెలుపుతున్నాడు..మరి ఇది సాంగ్ అయినా సినిమా అయినా అందరి అంచనాలు పెట్ల పైనే ఉన్నాయి. చిత్ర యూనిట్ కూడా తన టేకింగ్ పై బలంగా చెబుతున్నారు మొత్తంగా మాత్రం ఈ చిత్రాన్ని దర్శకుడు పరశురామ్ పెట్ల మరో లెవెల్లో నిలబెట్టడం ఖాయం అని అర్థం అవుతుంది.

# జాన్వీకి తెలుగుపై కాదు.. మలయాళంపై ఆసక్తి!



అతిలోక సుందరి శ్రీదేవి గారాల పట్టీ జాన్వీ కపూర్ త్వరలోనే టాలీవుడ్ లో ఎంట్రీ ఇస్తోందని ఇటీవల ప్రచారమైంది. మహేష్ .. చరణ్ .. బన్ని లేదా దేవరకొండ సరసన ఈ బ్యూటీ నటించేందుకు ఆస్కారం ఉందని కథనాలొచ్చాయి. కానీ ఇవేవీ నిజాలు కాదని తాజా పరిణామం చెబుతోంది. జాన్వీ ఇప్పటివరకు ఏ సౌత్ ఇండియన్ సినిమాకి ఎందుకు సంతకం చేయలేదో తాజా ఇంటరవ్యూలో వెల్లడించింది.బాలీవుడ్ తో పాటు సౌత్ లోనూ సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతున్నా ఇంకా తనవైపు అంతగా వ్వావ్ అనిపించే స్క్రిప్ట్ ఏదీ రాలేదని జాన్వీ తెలిపింది. గతంలో చాలా ఆఫర్లతో పలువురు దక్షిణాది దర్శకనిర్మాతలు తనను సంప్రదించారు. కానీ ఇంకా ఏ సౌత్ ఇండియన్ సినిమాకి సైన్ చేయలేదు. కొందరితో మాట్లాడాను.. కానీ ఓ మై గాడ్.. నేను దీన్ని చేయాలి అనిపించలేదని సూటిగా అసలు కారణం చెప్పేసింది. దక్షిణాది చిత్రాలకు విపరీతమైన అభిమానినే కానీ.. నటించేందుకు సరైన స్క్రిప్ట రాలేదని అంగీకరించింది. ఇటీవల నెట్ఫ్లిక్స్ చూస్తున్నా. చరిత్ర.. మలయాళ సినిమాలకు ప్రాధాన్యతనిస్తున్నానని తెలిపింది. మలయాళ స్టార్ ఫహద్ ఫాజిల్ కి జాన్వీ వీరాభిమాని. ఇటీవల ఫహద్ నటించిన ట్రాన్స్ సినిమాని చూశానని అందులో అతను అద్భుతంగా నటించాడని జాన్వీ అభిప్రాయపడింది. మలయాళ చిత్ర పరిశ్రమను కూడా అన్వేషించాలనుకుంటున్నట్లు జాన్వీ ఒప్పుకుంది. తాజా సన్నివేశాన్ని బట్టి దక్షిణ భారత సినిమాల్లో జాన్వీ అరంగేట్రం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్న అభిమానులు మరికొంత కాలం వేచి ఉండాల్సిందే. ముఖ్యంగా తెలుగులో ఇప్పుడే ఎంట్రీ లేదని క్లారిటీ వచ్చేసినట్టే. తన ఆసక్తిని గమనిస్తుంటే తెలుగు కంటే మలయాళం తన తొలి ప్రాధాన్యత అని అర్థమవుతోంది. కానీ మామ్ శ్రీదేవి మాత్రం జాన్వీ తెలుగు-తమిళ్ లోనూ తనలాగే పెద్ద స్టార్ అవ్వాలని కోరుకున్నారు. ఆ కోరికను ఫుల్ ఫిల్ చేసేందుకు అయినా ఇటువైపు దృష్టి సారిస్తుందేమో చూడాలి.

# హీరోపై చీటింగ్ కేసు పెట్టిన నిర్మాత



తమిళ స్టార్ హీరో శింబు పై మరో కేసు నమోదు అయ్యింది. ఇప్పటికే పలు వివాదాలను ఎదుర్కొంటున్న శింబు పై ఈసారి తమిళ నిర్మాత మైఖేల్ రాయప్పన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తనను శింబు మోసం చేశాడంటూ ఫిర్యాదులో పేర్కొన్నాడు. మూడు పేజీల ఫిర్యాదు ను చెన్నై నగర పోలీసులకు ఇవ్వడం జరిగింది. ఫిర్యాదులో శింబు వల్ల తాను పడ్డ ఇబ్బందులను మరియు ఎదుర్కొన్న ఆర్థిక సమస్యల గురించి అతడు వివరించాడు. శింబు తో పాటు ఆయన తల్లి దండ్రులు కూడా తనను మానసికంగా వేదించారంటూ నిర్మాత ఫిర్యాదులో పేర్కొనడం జరిగింది.ఫిర్యాదు వివరాల్లోకి వెళ్తే... 2016 లో శింబు హీరోగా అన్బానవన్ అసరాదవన్ అడంగాదవన్ అనే సినిమాను నిర్మాత మైఖేల్ నిర్మించాడు. ఆ సినిమా పూర్తి కాకుండానే విడుదల చేయడం జరిగింది. షూటింగ్ పూర్తి కాకుండా విడుదల చేయడం కరెక్ట్ కాదని నేను ఎంతగా చెప్పినా కూడా శింబు ఒప్పుకోకుండా నష్టం వస్తే నేను చూసుకుంటా.. మరో సినిమాను చేస్తానంటూ హామీ ఇచ్చి సినిమాను విడుదల అయ్యేలే చేశాడు. అన్బానవన్ అసరాదవన్ అడంగాదవన్ సినిమాకు అధిక రవిచంద్రన్ దర్శకత్వం వహించాడు. ఆ సినిమా విడుదల తర్వాత నష్టం తప్పలేదు. మొత్తంగా 15 కోట్ల రూపాయల నష్టం వచ్చింది. 12 కోట్ల రూపాయలను పంపిణీదారులకు కట్టాల్సి ఉంది. నష్టం పూడ్చడానికి సినిమా చేస్తానంటూ హామీ ఇచ్చిన శింబు ఆ హామీని నిలుపుకోలేదు.ఆ సమయంలోనే నిర్మాతల మండలికి వెళ్లాను. ఆ సమయంలో విశాల్ ప్రెసిడెంట్ గా ఉన్నాడు. విశాల్ ఆధ్వర్యంలో శింబు మా బ్యానర్ లో మరో సినిమాను చేసేందుకు ఒప్పుకున్నాడు. ఆ తర్వాత మళ్లీ సినిమాను చేసేందుకు నిరాకరించాడు. కొత్త అధ్యక్షుడు రావడంతో తన హామీని కూడా శింబు మళ్లీ పక్కకు పెట్టాడు. ఆయన తల్లిదండ్రులను అడిగే ప్రయత్నం చేస్తే వారు కూడా శింబుకు మద్దతుగా మాట్లాడారు.

## రజినీ సినిమాపై పెరుగుతున్న అంచనాలు.!

కోలీవుడ్ సూపర్ స్టార్ రజినీకాంత్ మళ్ళీ తన స్టార్డం కి తగ్గ భారీ హిట్ అందుకుంటే చూద్దాం అని అంతా ఎప్పుడు నుంచో అనుకుంటున్నారు కానీ అది మాత్రం తలైవర్ అభిమానులకు కాస్త దూరంగానే ఉంది. కానీ ఈసారి మాత్రం తన లేటెస్ట్ సినిమా ''అన్నాత్తే'' తెలుగులో "పెద్దన్న" గా రిలీజ్ అవుతున్న సినిమా పై మాత్రం మంచి అంచనాలు నెలకొన్నాయి.అలాగే నిన్న రిలీజ్ చేసిన ట్రైలర్ తో రజినీ స్ట్రాంగ్ కం బ్యాక్ మళ్ళీ కన్ఫర్మ్ అని వైబ్స్ అటు కోలీవుడ్ తో పాటు టాలీవుడ్ లో కూడా స్టార్ట్ అయ్యాయి. రెండు భాషల్లో కూడా ఈ సినిమా ట్రైలర్ కి పాజిటివ్ రెస్పాన్స్ వస్తుండడంతో రజినీ సినిమా దీపావళి కానుకగా రజినీ అదిరే ట్రీట్ ఇవ్వబోతున్నట్టు అర్ధం అవుతుంది.మరి స్టార్ దర్శకుడు శివ ఈ చిత్రాన్ని తెరకెక్కించగా నయనతార ఈ సినిమాలో హీరోయిన్ గా నటించింది. అలాగే కీర్తి సురేష్ రజినీ సోదరి పాత్రలో నటించగా సన్ పిక్చర్స్ వారు ఈ చిత్రాన్ని నిర్మాణం వహించారు.

## డైరెక్టర్ ను తిట్టి మరీ క్షమాపణలు చెప్పించుకుందట



బాలీవుడ్ లోనే కాకుండా ఏ ఇండస్ట్రీలో అయినా కూడా హీరోయిన్స్ దర్శకుల మాట వినాల్సిందే. కొన్ని సార్లు దర్శకులు తిట్టినా కూడా ఓర్చుకుని ముందుకు సాగాలి. దర్శకులకు నచ్చకుంటే సినిమా నుండి తొలగించే సందర్భాలు ఉంటాయి. అందుకే దర్శకులకు అనుగుణంగా నడుచుకోవాలంటూ ఉంటారు. దర్శకులు సీనియర్ లు అయితే వారికి కనీసం ఎదురు కూడా చెప్పకూడదు. కాని కొత్త దర్శకులు అయితే మాత్రం నటీ నటులు వారికి ఎదురు తిరుగుతూ ఉంటారు. కొన్ని సార్లు కొత్త దర్శకుడు పట్టుదలతో ఉంటే నిర్మాతలు ఇబ్బంది పడుతూ ఉంటారు. బాలీవుడ్ హీరోయిన్ ఇషా గుప్తా ఒక సినిమా షూటింగ్ సందర్బంగా దర్శకుడితో గొడవ పడిందట. అతడు తిడితే తిరిగి అతడిని తిట్టి షూటింగ్ నుండి తప్పుకుంటున్నట్లుగా వెళ్లి పోయిందట. షూటింగ్ ను కంటిన్యూ చేయడం కోసం నిర్మాతలు చాలా కష్టపడాల్సి వచ్చిందట.తాజా ఇంటర్వ్యూలో ఇషా గుప్తా మాట్లాడుతూ.. గతంలో తాను ఒక సినిమా లో నటిస్తున్న సమయంలో దర్శకుడు తాను ఏ డ్రస్ లో రావాలో ముందుగా చెప్పలేదు. ఆ విషయంలో మా ఇద్దరి మధ్య కమ్యూనికేషన్ జరగలేదు. దాంతో షూటింగ్ కు హాజరు అవ్వడం లో లేట్ అయ్యింది. లొకేషన్ కు ముందుగానే వెళ్లినా కూడా షూటింగ్ కు వేసుకోవాల్సిన కాస్ట్యూమ్స్ గురించి చెప్పక పోవడంతో ఆలస్యం అయ్యింది. ఆ విషయం దర్శకుడు పట్టించుకోకుండా నీ వల్ల ఇంత ఆలస్యం అంటూ నా పై అరవడం మొదలు పెట్టాడు. దాంతో నేను కూడా అతడి మాటలకు మాట సమాధానం ఇచ్చాను. నా కాస్ట్యూమ్స్ విషయంలో ముందుగా చెప్పకుండా నా పై అరిస్తే ఎలా అన్నాను. అతడి ప్రతి మాటకు సమాధానం చెప్పాను. షూటింగ్ లో పాల్గొనకుండా అక్కడ నుండి వెళ్లి పోయాను.నిర్మాతలు రెండు మూడు సార్లు షూటింగ్ కు హాజరు అవ్వాలని విజ్ఞప్తి చేసినా కూడా నేను మాత్రం వెళ్లలేదు. చివరకు ఆ దర్శకుడు వచ్చి క్షమాపణలు చెప్పి షూటింగ్ కు హాజరు అవ్వాల్సిందిగా కోరడంతో మళ్లీ షూటింగ్ కు వెళ్లాను అంది. తప్పు లేకుండా అస్సలు మాట పడవద్దని కొత్త హీరోయిన్స్ కు ఆమె సలహా ఇచ్చింది. సీనియర్ దర్శకుల వద్ద ఇలాంటివి కష్టం కాని ప్రతి సారి కూడా రాజీ పడి దర్శకులు నిర్మాతలు ఏమన్నా కూడా తల దించుకుని ఉండవద్దు అన్నట్లుగా ఆమె వ్యాఖ్యలు చేసింది.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at : Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com